Estd : 1998, RNI No.68319/98

# మెట్రో ఈవినింగ్స్

ఎడిటర్ : దేవరకొండ కాళిదాస్


రూ.6/-

హైదరాబాద్,బుధవారం,
మే 20, 2026
పేజీలు : 8+4
సంపుటి: 28,సంచిక:296

Published from Hyderabad http://epaper.metroevenings.com Metro Evenings Telugu Daily

బుధవారం, తేది:20-05-2026 శ్రీ పరాభవ నామ సంవత్సరం,అధిక జ్యేష్ఠ మాసం,ఉత్తరాయణం-వసంత రుతువు,బహుళ పక్షం,చవితి,ఆర్ద్ర,వర్జ్యం,రా.10.29 ల 11.59

గోల్కొండ TV



## డెన్మార్క్, ఫిన్లాండ్, ఐస్లాండ్ పీఎంలతో మోదీ భేటీ

ఇంటర్నెట్ డెస్క్:నార్వే పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ తాజాగా డెన్మార్క్, ఐస్లాండ్, ఫిన్లాండ్ పీఎంలతో సమావేశమయ్యారు. డెన్మార్క్ ప్రధాని ఫ్రెడెరిక్సన్‌తో భేటీలో భారత్లో మరిన్ని పెట్టుబడులకు ఆహ్వానించానన్నారు.

# భూమి మండిపోతోంది



ఇంటర్నెట్ డెస్క్:ఎండలతో భూమి వేడెక్కడం కాదు మండిపోతుంది అని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈసారి ఎండలు మామూలుగా ఉండవని కూడా అప్రమత్తం చేస్తున్నారు. ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాలలో ఎండలు తీవ్ర తరం అయ్యాయి. 45 డిగ్రీల సెల్సియస్ ని క్రాస్ చేస్తున్నాయి. రానున్న నాలుగైదు రోజులలో మరింతగా ఎండలు ముదిరే అవకాశలు ఉందని అంటున్నారు. అందువల్ల మధ్యాహ్నం సమయం లో ఎవరూ బయటకు రాకపోవడమే మంచిదని సూచనలు చేస్తున్నారు. అగ్గి రాలుస్తోంది ప్రస్తుతం అగ్గి కార్తెలు నడుస్తున్నాయి. ఈ నెల 10 నుంచి మొదలైన అగ్గి కార్తెలతో అగ్గి రాలుస్తోంది. బయట ఎండ వేడిమి తారస్థాయికి చేరుకుంటోంది. దాంతో అనేక చోట్ల వేసవి తీవ్ర ప్రతాపం చూపిస్తోంది. అగ్గి కార్తెలు మరో వారం రోజుల పాటు కొనసాగనున్నాయి . ఈ అగ్గి కార్తెలలోనే తీవ్ర వడ గాలులు వీస్తున్నాయి. అందుకే రానున్న రోజులల్లో బయటకు ఎవరూ వెళ్లరాదని ప్రకృతి విపత్తుల సంస్థ హెచ్చరిస్తోంది. ముఖ్యంగా వృద్ధులు చిన్న పిల్లో అసలు బయట తిరగవద్దు అని కూడా సూచిస్తోంది. ఇంటి పట్టునే ఉంటూ తగిన విధంగా వేసవి వేడి నుంచి ఉపశమనం పొందాలని దిశా నిర్దేశం చేస్తున్నారు. ఇక అసలైన ఎండలు ముందు ముందు ఉన్నాయని అంటున్నారు. రోహిణీ కార్తెలు అంటేనే రోళ్ళు బద్ధలు కొట్టే ఎండలు అని అంటారు. అలా ఈ నెల 25 నుంచి రోహిణి కార్తెలు మొదలవుతున్నాయి. జూన్ 8 వరకూ రోహిణీ కార్తెలు రెండు తెలుగు రాష్ట్రాలను ఒక్క లెక్కన మండించేస్తాయని అంటున్నారు. ఆ తరువాత వచ్చే మృగశిర కార్తెలతోనే వేసవి ఎండల తాకిడి ఎంతో కొంత తగ్గుతుందని అంటున్నారు. అంటే ఇరవై రోజుల పాటు తీవ్రాతి తీవ్రమైన ఎండలు ఉన్నాయని చెబుతున్నారు. అందువల్ల ప్రతీ ఒక్కరూ తగిన విధంగా జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని అంటున్నారు. ఇదిలా ఉండగా, దేశంలోని అనేక ప్రాంతాలలో రానున్న నాలుగైదు రోజులలో గరిష్ట ఉష్ణోగ్రతలు 3 నుండి 5 డిగ్రీల సెల్సియస్ వరకు పెరుగుతాయని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## 23న గుట్టలో కేబినెట్

హైదరాబాద్ (మెట్రో న్యూస్): తెలంగాణ మంత్రివర్గం సమావేశం ఈసారి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరి గుట్టలో జరగనుందా..? ఈనెల 21న అంత్య పుష్కరాల ప్రారంభోత్సవం కార్యక్రమం కారణంగా... కేబినెట్‌ను రెండు రోజులు వాయిదా వేయాలని రేవంత్ సర్కారు నిర్ణయించిందా..? ఆరోజు మంత్రులు, అధికారులు పుష్కరాల బిజీ కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నారా..? ఎలాగూ గోశాల ప్రారంభోత్సవం ఉంది కాబట్టి... పనిలోపనిగా గుట్టలోనే మంత్రి మండలి భేటీ జరపాలని ప్రభుత్వం భావిస్తోందా..? అంటే అవుననే సంకేతాలు వినిపిస్తున్నాయి.



## పరేడ్ గ్రౌండ్స్‌లో ఆవిర్భావ వేడుకలు

### ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమీక్ష

హైదరాబాద్ (మెట్రో న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాలు ఈసారి సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానంలో నిర్వహించాలని రేవంత్ సర్కారు నిర్ణయించింది. ఇప్పటివరకు నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహిస్తున్న సంగతి తెల్సిందే. ఈసారి జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగానిర్వహించేందుకు తగు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ ఉన్నతాధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో సంబంధిత అధికారులతో ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు ముందుగా గన్ పార్క్‌ను సందర్శించి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అమర వీరులకు నివాళులర్పించిన అనంతరం పరేడ్ గ్రౌండ్ వేడుకల్లో పాల్గొంటారు.

## హైడ్రాకు మాన్సూన్ బాధ్యతలు

హైదరాబాద్ (మెట్రో న్యూస్): వర్షాకాల అత్యవసర (మాన్సూన్ ఎమర్జెన్సీ) పనుల నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం హైడ్రాకు అప్పగించింది. గతంలో జీహెచ్ఎంసీ పరిధికే పరిమితమైన ఈ సేవలు, ఇప్పుడు కొత్తగా ఏర్పడిన 3 మున్సిపల్ కార్పొరేషన్లకు విస్తరించనున్నాయి. ఇందుకు అవసరమైన నిధులను కేటాయించాలని 3 కార్పొరేషన్లను ఆదేశిస్తూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్ రంజన్ జీవో జారీ చేశారు.

# పాలమూరుకు న్యాయం చేస్తాం

### నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్ (మెట్రో న్యూస్): ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రాజెక్టుల పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పునరుద్ఘాటించారు. దేవాదుల, ఎస్.ఎల్.బి.సి., సీతారామ ప్రాజెక్టులతో సరి సమానంగా పాలమూరు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి సమృద్ధిగా సాగు నీరు, త్రాగు నీరు అందించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని ఆయన సుస్పష్టం చేశారు. మంగళవారం మధ్యాహ్నం రాష్ట్ర సచివాలయంలో సహచర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరిలతో కలిసి రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రాజెక్టుల నిర్మణాల పురోగతిపై ప్రత్యేక సమీ సమావేశం నిర్వహించారు. నినిఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ పదేళ్ళ పాలనలో పాలమూరు జిల్లాకు జరిగిన అన్యాయాన్ని సరిదద్దేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్ తెలిపారు. మరో 15 రోజుల్లో ప్రత్యేక సమీ సమావేశం ఏర్పాటు చేసి పనుల వేగవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై పునఃసమీ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

# భారత సైన్యానికి అమెరికా అండ




### 428 మిలియన్ డాలర్ల సైనిక ప్యాకేజీకి ఆమోదం


ఇంటర్నెట్ డెస్క్: భారత్-అమెరికా రక్షణ సంబంధాలు మరింత బలపడ్డాయి. భారత సైనిక సామర్థ్యాన్ని పెంచే దిశగా అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. అపాచీ హెలికాప్టర్లు, ఎం777 హోవిట్జర్ల నిర్వహణ, మద్దతు కోసం సుమారు 428.2 మిలియన్ డాలర్ల విలువైన రెండు సైనిక ఒప్పందాలకు అమెరికా విదేశాంగ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మేరకు మే 18న అమెరికా కాంగ్రెస్‌కు వేర్వేరుగా నోటిఫికేషన్లు జారీ చేసింది.

ఈ ఒప్పందాల్లో మొదటిది ఎం777ఏ2 అల్ట్రా-లైట్ హోవిట్జర్ల దీర్ఘకాలిక నిర్వహణకు సంబంధించింది. దీని విలువ 230 మిలియన్ డాలర్లు. ఈ ప్యాకేజీలో విడిభాగాలు, మరమ్మతులు, శిక్షణ, సాంకేతిక సాయం, ఫీల్డ్ సర్వీస్ వంటివి ఉంటాయి. ఈ ఒప్పందానికి బీఏఈ సిస్టమ్స్ ప్రధాన కాంట్రాక్టర్‌గా వ్యవహరించనుంది.

రెండో ఒప్పందం ఏహెచ్-64ఇ అపాచీ హెలికాప్టర్ల నిర్వహణకు సంబంధించినది. దీని విలువ 198.2 మిలియన్ డాలర్లు. ఇందులో భాగంగా ఇంజినీరింగ్, సాంకేతిక, లాజిస్టిక్స్ మద్దతు, సిబ్బందికి శిక్షణ వంటి సేవలు అందిస్తారు.

## భారత్ పర్యటనకు పుతిన్

ఇంటర్నెట్ డెస్క్: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ ఏడాది సెప్టెంబర్ 12, 13 తేదీల్లో భారత్ లో పర్యటించనున్నారు. భారత్ ఆతిథ్యమిస్తున్న 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ఆయన ఢిల్లీ రానున్నట్లు ఆ దేశ అధ్యక్ష భవనం 'క్రెమ్లిన్' మంగళవారం అధికారికంగా ధృవీకరించింది. భారత్, రష్యా మధ్య వ్యూహాత్మక, రక్షణ రంగ బంధం బలపడుతున్న తరుణంలో పుతిన్ పర్యటన ఖరారు కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. గత డిసెంబర్‌లో జరిగిన 23వ భారత్-రష్యా వార్షిక సదస్సు కోసం పుతిన్ ఢిల్లీకి వచ్చారు. ఆ సమయంలో మోదీతో కలిసి ద్వైపాక్షిక సంబంధాల విస్తరణపై చర్చలు జరిపారు. ఆ పర్యటన జరిగిన ఏడాదిలోపే పుతిన్ రెండోసారి భారత్‌కు వస్తుండటం గమనార్హం.




## ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రభుత్వం కొత్త హెల్త్ స్కీమ్

హైదరాబాద్ (మెట్రో న్యూస్): ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కొత్తగా ఎంప్లాయీ హెల్త్ కేర్ ట్రస్ట్ ను ఏర్పాటు చేసింది. ఈ కొత్త హెల్త్ స్కీమ్ అమల్లో భాగంగా రాష్ట్ర ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ అన్ని ప్రభుత్వ శాఖలకు అత్యవసర ఆదేశాలు జారీ చేసింది. ఈ పథకం ద్వారా ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు వైద్య భద్రత కల్పించడమే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా కనిపిస్తోంది.ఉద్యోగుల ఆరోగ్య సేవలను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక ట్రస్ట్ ఏర్పాటు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగుల పూర్తి సమాచారాన్ని సేకరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించింది.

## కేఆర్ఎంబీ సమావేశం మరోసారి వాయిదా

హైదరాబాద్ (మెట్రో న్యూస్): నదీ జలాల్లో వాటా సహా ఇతర అంశాలపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు సమావేశం మరోమారు వాయిదా పడింది.బోర్డు 21వ సమావేశాన్ని తొలుత ఈ నెల 14వ తేదీన ఏర్పాటు చేశారు. అదే రోజు ఏపీ కేబినెట్ సమావేశం ఉండడంతో భేటీని ఈనెల 21వ తేదీకి గతంలో వాయిదా వేశారు. అయితే.. ఈ నెల 21న తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కానుంది. దీంతో కేఆర్ఎంబీ సమావేశాన్ని వాయిదా వేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. తెలంగాణ విజ్ఞప్తి మేరకు 21న జరగాల్సిన సమావేశాన్ని కేఆర్ఎంబీ వాయిదా వేసింది. సమావేశం తదుపరి తేదీని త్వరలోనే వెల్లడిస్తామని కృష్ణా బోర్డు తెలిపింది. ఈ మేరకు రెండు రాష్ట్రాలకు సమాచారం ఇచ్చారు.

# పాదయాత్ర చేసే హక్కు బీఆర్ఎస్‌కు లేదు :కాంగ్రెస్

**హైదరాబాద్ (మెట్రో న్యూస్ ):** పదేళ్ల హయాంలో పాలమూరు ను పట్టించుకోని బీఆర్ఎస్‌కు పాదయాత్ర చేసే హక్కు లేదని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకాటి శ్రీహరిలు ప్రభుత్వ విప్ యెన్నెం శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యేలు డా. వంశీ కృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, డా. రాజేష్ రెడ్డి, జి. మధుసూదన్ రెడ్డి, మేఘరెడ్డి, వీర్లపల్లి శంకర్లతో కలిసి మీడియా సమావేశం నిర్వహిం చారు. నార్లాపూర్ నుంచి ఉద్దండాపూర్ వరకు పాదయాత్ర చేస్తామం టున్న బీఆర్ఎస్ మాజీ మంత్రులకు నైతిక హక్కు లేదన్నారు పాల మూరు రంగారెడ్డి ప్రాజెక్టును 90 శాతం పూర్తి చేశామన్న బీఆర్ఎస్ వ్యాఖ్యలను వారు ఖండించారు2015లో భూత్పూర్‌లో రెండేళ్లలో ప్రాజెక్టు పూర్తి చేస్తామని అప్పటి సీఎం కేసీఆర్ ప్రకటించారని గుర్తు చేశారుపంపులు, మోటార్లు, సర్జ్ పూల్స్ కోసం 35 వేల కోట్లు కేటాయించినా, పదేళ్లలో కేవలం 25 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని విమర్శించారు.మెయిన్ కెనాల్స్, డిస్ట్రిబ్యూటర్లకు కనీసం అనుమతులు కూడా తీసుకురాలేదన్నారుపాలమూరురంగారెడ్డి పూర్తి కావాలంటే లక్ష కోట్ల రూపాయలు కావొచ్చన్నారు. కల్వకుర్తి, నెట్టంపాడు, కోయిల్ సాగర్ వంటి ప్రాజెక్టులపై కాంగ్రెస్ హయాంలోనే 8500 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు బీఆర్ఎస్ హయాంలో కేవలం 6300 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని చెప్పారుతుమ్మిడి హట్టి వద్ద 160 టీఎంసీల నీటి లభ్యత ఉందని, గ్రావిటీ ద్వారా నీళ్లు



తీసుకురావచ్చన్నారుఐదున్నర లక్షల ఎకరాల ఆయకట్టుకు కేవలం 4 టీఎంసీల రిజర్వాయర్లు మాత్రమే నిర్మించారని విమర్శించారుమల్లన్న సాగర్‌ను 50 టీఎంసీలతో నిర్మిస్తే, మహబూబ్‌నగర్ జిల్లాలో అలాంటి రిజర్వాయర్లు ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారుజూరాల రిజర్వాయర్ కెపాసిటీ కేవలం 6 టీఎంసీలేనని తెలిపారు పదేళ్లలో తట్టెడు మట్టి కూడా తీయలేదన్నారుఅలంపూర్‌లో ఆర్డీఎస్, మల్లమ్మకుంట, తుమ్మిళ్ల వద్ద రిజర్వాయర్లు నిర్మిస్తామని చెప్పి అమలు చేయలేదన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం, గ్యాస్ సబ్సిడీ, ఉచిత ఆర్టీసీ బస్సు, సన్న వడ్లకు బోనస్ వంటి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. పాలమూరురంగారెడ్డి పేరుతో వేల కోట్లు దోచుకున్నవారికి పాదయాత్ర చేసే నైతిక హక్కు లేదన్నారుప్రజాస్వామ్యాన్ని బీఆర్ఎస్ పాతర వేసిందని ఆరోపించారుతెలంగాణ ప్రజలు ఆలోచనాపరులని, బీఆర్ఎస్ నేతల మాటలు నమ్మరన్నారుపాలమూరుతో పాటు అన్ని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. పాలమూరు ప్రజలను అమాయకులుగా బీఆర్ఎస్ భావిస్తోందని విమర్శించారుపాలమూరు తర్వాత ప్రారంభమైన కాళేశ్వరం ఎలా పూర్తి చేశారని ప్రశ్నించారు ఒక్క మోటార్ బటన్ నొక్కితే ప్రాజెక్టు పూర్తైనట్లా అని ఎద్దేవా చేశారు21 ప్యాకేజీల్లో 18 మాత్రమే చేపట్టి, మూడింటిని పక్కన పెట్టారని ఆరోపించారు.ప్రజల విశ్వాసం కోల్పోయినందుకే బీఆర్ఎస్‌ను ప్రజలు ఇంటికి పంపించారని అన్నారు. పాలమూరుకు నిధులు ఇవ్వకపోతే అప్పటి మంత్రులు కేసీఆర్‌ను ఎందుకు నిలదీయలేదని ప్రశ్నించారురైతులు, వ్యవసాయం కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్య అంశాలని చెప్పారుపాలమూరు కింద ఒక్క ఎకరానికి అయినా నీళ్లు ఇచ్చారా అని ప్రశ్నించారు నీళ్లు, నిధులు, నియామకాలలో బీఆర్ఎస్ విఫలమైందన్నారుసంగెం బండ వద్ద పనులు పూర్తి చేయలేక పోయారని విమర్శించారుతమ ప్రభుత్వం సంగెం బండ ద్వారా 22 వేల ఎకరాలకు నీళ్లు ఇస్తోందన్నారుసీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే పలుమార్లు పాలమూరు ప్రాజెక్టులపై సమీక్షలు నిర్వహించారని తెలిపారుపాలమూరు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారుపాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుపై తమ ప్రభుత్వం ఇప్పటివరకు 9 వేల కోట్లు ఖర్చు పెట్టిందన్నారు.

## ఎంపీ అరవింద్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతల మండిపాటు




**హైదరాబాద్ (మెట్రో న్యూస్ ):** నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. మంగళవారం నాడిక్కడ కాంగ్రెస్ నాయకులు విడివిడిగా మీడియాతో మాట్లాడారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, అల్లం భాస్కర్ జగదీష్‌లు గాంధీ భవన్లో మీడియా తో మాట్లాడగా విప్ ఆది శ్రీనివాస్, మంత్రులు జూపల్లి, వాకాటి శ్రీహరి విప్ ఎన్నం శ్రీనివాస్ రెడ్డి లు సీఎల్పీ లో మీడియా తో మాట్లాడారు. తెలంగాణ ప్రజలు, అభివృద్ధి గూర్చి ఎంపీ లకు, కేంద్ర మంత్రులకు పట్టింపు లేదని వారు పేర్కొన్నారు.

## మెడికల్ బంద్‌కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

**హైదరాబాద్ (మెట్రో న్యూస్ ) :** దేశవ్యాప్తంగా మే 20న ఏఐఓసీడీ ఇచ్చిన బంద్ పిలుపు నేపథ్యంలో తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ప్రజలకు కీలక సూచనలు జారీ చేసింది.రోగులకు అత్యవసర మందుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.హాస్పిటల్స్‌కు అనుబంధంగా ఉన్న మెడికల్ షాపులు తెరిచి ఉంచాలని నిర్ణయించారు. అత్యవసర పరిస్థితుల్లో స్థానిక మెడికల్ స్టోర్ల ద్వారా మందులు అందుబాటులో ఉండేలా డ్రగ్ ఇన్‌స్పెక్టర్లతో సమన్వయం కొనసాగుతుందని వెల్లడించారు.అపోలో, మెడ్‌ప్లస్ వంటి కార్పొరేట్ మెడికల్ స్టోర్లను కూడా తెరిచి ఉంచాలనిసూచిం చారు. రాష్ట్రవ్యాప్తంగా అవసరమైన మందుల లభ్యతపై డ్రగ్స్ కంట్రో ల్ అడ్మినిస్ట్రేషన్ నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తోందన్నారు. అత్యవసర మందులు అందుబాటులో లేకపోతే స్థానిక డ్రగ్ ఇన్‌స్పెక్టర్ లేదా అసిస్టెంట్ డైరెక్టర్‌ను సంప్రదించాలని సూచించారు. సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1800 5996969ను సంప్రదించవచ్చని తెలిపారు.

## లులు మాల్ కిచెన్‌లో పురుగులు, కుళ్లిన కూరగాయలు : ఫుడ్ సేఫ్టీ తనిఖీలు

**హైదరాబాద్ (మెట్రోన్యూస్ ):** హైదరాబాద్ లోని కేపీహెచ్బీలో ఉన్న లులుమాల్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఇటీవల లులుమాల్ మిక్చర్‌లో ఫ్రైడ్ బల్లి వచ్చిందంటూ సోషల్ మీడియాలో వీడియో వైరల్ అవ్వడంతో పాటు ఫిర్యాదు అందడంతో మంగళవారం లులు హైపర్ మార్కెట్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీల్లో ఇన్ హౌస్ కిచెన్ లో పరిశుభ్రత లోపాలు గుర్తించారు అధికారులు. కిచెన్ పరిసరాల్లో పురుగులు, కీటకాలు గుర్తించామని కుళ్లిపోయిన కూరగాయలు గుర్తించామని తెలిపారు అధికారులు. ఫ్రిజ్‌లలో నిల్వ చేసిన మిగిలిన ఆహార పదార్థాల స్వాధీనం చేసుకొని.. అక్కడికక్కడే తొలగించారు అధికారులు. గడువు ముగియనున్న ప్యాక్డ్ ఫుడ్‌పై తప్పుదారి పట్టించే లేబుళ్లు గుర్తించామని.. బేసన్ పిండి, ఆటా, పప్పుల్లో పురుగులను గుర్తించామని తెలిపారు అధికారులు. గడువు ముగిసిన ఫుడ్ లైసెన్స్‌తో ఫుడ్ ప్యాకెట్లు విక్రయిస్తున్నారని తెలిపారు




అధికారులు.ప్యాకెట్లపై పోషక విలువలు, తయారీదారు వివరాలు లేవని.. బుచరింగ్ ఏరియాలో మాంస వ్యర్థాలతో డ్రైన్లు మూసుకుపోయాయని తెలిపారు అధికారులు. దుర్వాసనతో ప్రజారోగ్యానికి ముప్పు ఉందంటూ హెచ్చరిస్తున్నారు అధికారులు. సుమారు 150 కిలోల స్వీట్స్, నూనెలు, పిండి, పప్పుల స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు.తెలిపారు.కల్తీ అనుమానంతో ఫుడ్ శాంపిల్స్ సేకరించామని..అధిక కృత్రిమ రంగుల వినియోగంపై ల్యాబ్‌కు నమూనాల పంపించామని తెలిపారు. ఆహార పదార్థాలు కొనుగోలు చేసే సమయంలో వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు అధికారులు.

## 3.7 కేజీల గంజాయి పట్టివేత





**హైదరాబాద్ (మెట్రో న్యూస్ ):** శేర్లింగంపల్లిలో గోప్పనపల్లి తాండ ప్రాంతంలో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని సమాచారం మేరకు ఎస్టిఎఫ్ సిటీ సీఐ వెంకటేశ్వర్లు సిబ్బంది కలిసి పరిసర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో ఆర్.హుస్సేన్, అసి ఫుల్ మియా అనే ఇద్దరు వ్యక్తుల వద్ద 3.7 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.వీరిద్దరిని శేర్లింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు ఎస్టిఎఫ్ సిటీ వెంకటేశ్వర్లు తెలిపారు.

**దూల్పేట్‌లో 1.630 కేజీల గంజాయి పట్టివేత**

దూల్పేట జాలి హనుమాన్ మందిర్ ప్రాంతంలో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని సమాచారం మేరకు హైదరాబాద్ ఎన్ఫోర్స్మెంట్ ఏ టీం సీఐ మహేష్ సిబ్బంది కలిసి ఒక ఇంటిపై దాడి నిర్వహించి 1.630 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.గంజాయితోపాటురూ.21,850 నగదును కూడా సీజ్ చేశారు. ఈ కేసులో అరవింద్ సింగ్ ను అరెస్ట్ చేశారు.ఇదే కేసులో మనీష్ అనే వ్యక్తిపై కూడా కేసు నమోదు చేసినట్లు సీఐ మహేష్ తెలిపారు. నిందితున్ని గంజాయిని నగదును దూల్పేట్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు తెలిపారు.

## వాట్సాప్ మీసేవలో మరిన్ని సేవలు

### డిజిటల్ సేవలను మరింత విస్తరించిన జీహెచ్ఎంసీ




**హైదరాబాద్ (మెట్రో న్యూస్):** జీహెచ్ఎంసీకి సంబంధించిన పౌర సేవలను కొత్తగా మీసేవ వాట్సాప్, చాట్‌బాట్ ద్వారా తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రజలకు మరింత సౌకర్యం, అందుబాటు, పారదర్శకత కల్పించే దిశగా ఈ సేవలను విస్తరించారు. ఈ మేరకు ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ విభాగం మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నాయకత్వంలో మీసేవ ద్వారా పౌర సేవలను మరింతగా తీర్చిదిద్దుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వ డిజిటల్ సేవల ప్రధాన వేదికగా ఉన్న మీసేవను వాట్సాప్, చాట్‌బాట్ ద్వారా మరింత విస్తరించారు. ఈ అదనపు డిజిటల్ ఛానల్‌ను 2025 నవంబర్ 18న ప్రారంభించారు. కొత్తగా జీహెచ్ఎంసీ ప్రాపర్టీ అసెస్‌మెంట్ రివిజన్, జనన ధ్రువీకరణ సవరణ, మరణ ధ్రువీకరణ సవరణ, బర్త్ హోమ్(ఇంటి దగ్గర పుట్టిన), డెత్ హోమ్(ఇంటి దగ్గర చనిపోయిన), ప్రాపర్టీ డోర్ నంబర్ సవరణ, ప్రాపర్టీ పేరు సవరణ, ప్రాపర్టీ ట్యాక్స్ సేవలు, ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ సేవలను వాట్సాప్ మీసేవలో చేర్చారు. రాష్ట్రవ్యాప్తంగా పౌరులు ఈ సేవలను వాట్సాప్ ద్వారానే పొందవచ్చని ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ విభాగం తెలిపింది. సేవలు పొందేందుకు ముందుగా 8096958096 నంబర్‌ను మొబైల్‌లో మీసేవ తెలంగాణ పేరుతో సేవ్ చేసుకోవాలి. అనంతరం వాట్సాప్‌లో ఆ నంబర్‌కు హాయ్ సందేశం పంపాలి. అవసరమైన సేవ పేరు టైప్ చేసి, మెనూలో కనిపించే ఓపెన్ సర్వీస్ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. ఫారంలో అడిగిన వివరాలు, చెల్లింపు పూర్తిచేస్తే దరఖాస్తు వెంటనే వాట్సాప్ ద్వారా నమోదవుతుంది. డిజిటల్ సేవలను నిరంతరం విస్తరించడం, ప్రభుత్వ వ్యవస్థల విశ్వసనీయతను బలోపేతంచేయడం,పౌరులకు సులభమైన అనుభవంకల్పించడంతమలక్ష్యమనితెలంగాణ ప్రకటించింది.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ల అమలును నిలిపివేయాలి.. రద్దు చేయాలి

### - టీఎంఎస్ఆర్‌యూ జనరల్ సెక్రటరీ సీహెచ్ భాను కిరణ్ డిమాండ్

**హైదరాబాద్ (మెట్రో న్యూస్):** ఇటీవల ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు రాగానే, కేంద్ర ప్రభుత్వం మే 8వ తేదీన దేశవ్యాప్తంగా నాలుగు కార్మిక కోడ్‌లకు సంబంధించిన నిబంధనలను గెజెట్ నోటిఫికేషన్ ద్వారా ఏకపక్షంగా ఖరారు చేయడాన్ని నిరసిస్తూ తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం కేంద్ర కార్మిక శాఖ కార్యాలయము ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన ప్రదర్శనను ఉద్దేశించి టీఎంఎస్ ఆర్ యు జనరల్ సెక్రటరీ భాను కిరణ్ మాట్లాడుతూ, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్పొరేట్ యాజమాన్యాలకు ఊడిగం చేస్తూ, దశాబ్దాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను బలహీన పరిచేందుకే ఈ నల్ల చట్టాల రూల్స్‌ను తీసుకొచ్చిందని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ కొత్త కోడ్‌ల వల్ల కార్మికుల ఉద్యోగ భద్రతకు తీవ్ర ముప్పు వాటిల్లడమే కాకుండా, ప్రశ్నించే ట్రేడ్ యూనియన్ల పాత్రను తగ్గించేలా నిబంధనలు ఉన్నాయని మండిపడ్డారు. ముఖ్యంగా ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ పేరుతో పర్మనెంట్ ఉద్యోగాల సంస్కృతిని దెబ్బతీసి, కార్మికులను తీవ్ర అభద్రతాభావంలోకి నెట్టే ప్రయత్నం జరుగుతోందని, యాజమాన్యాలకు అనుకూలంగా పనిగంటలను 8 గంటల నుండి 12 గంటల వరకు పొడిగించుకునేలా అవకాశం కల్పించడం కార్మిక లోకాన్ని వంచించడమేనని ఆయన దుయ్యబట్టారు.ఈ నల్ల చట్టాల వల్ల మెడికల్ మరియు సేల్స్ రిప్రజెంటేటివ్స్ రంగానికి తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న సేల్స్




ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ 1976 ని ఈ కొత్త కోడ్‌లలో విలీనం చేయడం ద్వారా, మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్‌కు చట్టపరంగా ఉన్న రక్షణలు, ప్రత్యేక సెలవులు, స్థిరమైన పనివేళల నిబంధనల అమలులో అనేక అవరోధాలు, చట్టపరమైన సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. దీనివల్ల ఉద్యోగులు తీవ్ర ఒత్తిళ్లకు లోనవుతూ, యాజమాన్యాల వేధింపులను ఎదుర్కోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో గెలవగానే కార్పొరేట్ శక్తుల ఎజెండాను అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై టీఎంఎస్ ఆర్ యు రాజీలేని పోరాటం చేస్తుందని హెచ్చరించారు. కార్మిక వ్యతిరేకమైన ఈ 4 కోడ్‌లను కేంద్రం వెంటనే ఉపసంహరించుకోవాలని, అలాగే సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ 1976 ద్వారా లభించే రక్షణలను యథావిధిగా పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ నల్ల చట్టాలను రద్దు చేయని పక్షంలో రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా మరిన్ని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని, మెడికల్ రిప్రజెంటేటివ్స్, కార్మికులు అందరూ కలిసికట్టుగా ఈ పోరాటంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

## ఫిజికల్ లిటరసీ ప్రాముఖ్యం పెరగాలి

### - పద్మభూషణ్ పుల్లెల గోపీచంద్



**హైదరాబాద్ (మెట్రో న్యూస్):** గచ్చిబౌలి స్టేడియం వేదికగా నిర్వహించిన "యూత్ అండ్ స్పోర్ట్స్ వీక్2026" కార్యక్రమంలో పద్మభూషణ్ పురస్కార గ్రహీత పుల్లెల గోపీచంద్ "ఫిజికల్ లిటరసీ" అంశంపై మంగళవారం ప్రత్యేక ఉపన్యాసం ఇచ్చారు. తెలంగాణ క్రీడాశాఖ ఆధ్వర్యంలో "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా మే 18 నుంచి 23 వరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. యువత సాధికారత, ఫిట్‌నెస్ ప్రోత్సాహం ప్రధాన లక్ష్యాలుగా ఈ వేడుకలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా గోపీచంద్ మాట్లాడుతూ, శారీరక సాక్షరత ప్రాధాన్యత కేవలం క్రీడాకారులకు మాత్రమే కాకుండా సమాజంలోని ప్రతి వర్గానికీ తెలియాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఎండీ డా. ఎ. సోనిబాలా దేవి మాట్లాడుతూ, రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి, గ్రామీణ స్థాయిలో క్రీడల ప్రోత్సాహంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. శారీరక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం, క్రీడల్లో సామాజిక భాగస్వామ్యాన్ని విస్తరించడం, రాష్ట్రంలోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడం లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు సుజాత, రవితేజ, గచ్చిబౌలి స్టేడియం అడ్మినిస్ట్రేటర్ కన్నం మధు, కోచ్‌లు మరియు యువ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాలమూరుపై కళ్లు తెరిచిన సర్కారు

### - మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**హైదరాబాద్ (మెట్రో న్యూస్):** పాలమూరుపై రెండున్నరేళ్లకు కాంగ్రెస్ సర్కార్ కండ్లు తెరిచిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పోరుబాట పేరుతో పాదయాత్ర చేయాలన్న నిర్ణయంతోనే ప్రభుత్వం మొద్దు నిద్రలేచిందన్నారు. 90 శాతం పూర్తయిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలలో మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేయకుండా విలువైన రెండున్నరేళ్ల సమయం వృధా చేశారని ఆయన ఒక ప్రకటనలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం కారణంగా ప్రాజెక్టు వ్యయం పెరిగిపోతుందన్నారు. కాలువల టెండర్లను రద్దు చేయడం, రెండన్నరేళ్లుగా తట్టెడు మట్టి ఎత్తకపోవడం మీద ప్రభుత్వాన్ని తాము ఎప్పటికప్పుడు నిలదీస్తున్నట్టు చెప్పారు. పాలమూరు బిడ్డ అని చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి ఒక్కనాడు పాలమూరు ప్రాజెక్టుల మీద సమీక్ష చేయలేదని విమర్శలు సంధిస్తూ బీఆర్ఎస్ నిలదీస్తోందని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గుర్తుచేశారు. ఇప్పటికే పనులు పూర్తి చేసి ఉంటే ఈ ఏడాది నార్లాపూర్‌తోపాటు ఏదుల, వట్టెం, కరివెనలో దాదాపు 45 టీఎంసీల వరకు నీటిని నింపుకునే అవకాశం ఉండేదన్నారు. రెండున్నరేళ్లుగా ప్రాజెక్టు పనులను పడావు పెట్ట డం మీద త్వరలో నార్లాపూర్ నుండి ఉదండాపూర్ వరకు పాదయాత్ర చేయాలని ఈ నెల 15న బీఆర్ఎస్ నిర్ణయం తీసుకుందన్నారు. ఈ నేప థ్యంలోనే ఈ రోజు పాలమూరు ప్రాజెక్టుల మీద జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో సీఎంసమీక్షనిర్వహించారని పేర్కొన్నారు.

## భారత్‌లో శాంతి సామరస్యం కోసం ప్రార్థనలు చేయండి

### - డీసీసీ చీఫ్ ఖాలీద్

**హైదరాబాద్ (మెట్రో న్యూస్ ):** హజ్ యాత్రికులు భారత్‌లో శాంతి, సామరస్యానికి ప్రార్థనలు చేయాలని హైదరాబాద్ డీసీసీఅధ్యక్షులు ఖాలీద్ సూచించారు.మంగళవారం హజ్ యాత్రకు బయలుదేరుతున్న యాత్రికులను ఉద్దేశించి,ఆయన మాట్లాడారు. పవిత్ర యాత్ర సందర్భంగా భారత్‌లో శాంతి, ఐక్యత మరియు సామాజిక సామరస్యానికి ప్రార్థనలు చేయాలని కోరారు.పవిత్ర హజ్ యాత్ర చేయడానికి అల్లాహ్ ఎంపిక చేసిన వారు అదృష్టవంతులన్నారు.ప్రపంచవ్యాప్తంగా దాదాపు 200 కోట్ల ముస్లింలు ఉన్నప్పటికీ, ప్రతి సంవత్సరం కేవలం 20 నుంచి 25 లక్షల మందికే హజ్ చేయడానికి అవకాశం లభిస్తుందని చెప్పారు. యాత్రికులు కేవలం ఒక ప్రయాణం చేయడం కాదు, అల్లాహ్ ప్రత్యేక అతిథులుగా ప్రయాణిస్తున్నారని పేర్కొన్నారు.ఇస్లామిక్ బోధనలను ప్రస్తావిస్తూ, మస్జిద్-ఎ-హరామ్‌లో చేసే ప్రార్థనలకు అపారమైన ఆధ్యాత్మిక విలువ ఉందని చెప్పారు. నిజాయితీగా హజ్ చేసి పాపాలకు దూరంగా ఉండే వ్యక్తి, కొత్తగా పుట్టిన శిశువులా పవిత్రంగా తిరిగి వస్తాడని ఒక హదీస్‌లో చెప్పబడిందని వివరించారు.కాబాను మొదటిసారి దర్శించే సమయంలో, లబ్బైక్ చదివేటప్పుడు లేదా అరఫాత్‌లో



చేతులు ఎత్తి ప్రార్థించే సమయంలో భారత్‌ను ప్రత్యేకంగా తమ ప్రార్థనల్లో గుర్తు పెట్టుకోవాలని యాత్రికులను ఖాలిద్ సైఫుల్లా కోరారు.మన దేశంలో ప్రేమ సజీవంగా ఉండాలని, ద్వేషం ఓడిపోవాలని, మన పిల్లలు ద్వేష భాష కాదు ప్రేమ భాష నేర్చుకోవాలన్నారు.కొంతమంది రాజకీయ లాభాల కోసం ప్రసంగాలు, చర్యలు మరియు రెచ్చగొట్టే ప్రయత్నాల ద్వారా వర్గాల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ద్వేషాన్ని వ్యాప్తి చేస్తున్న వారి బలం తగ్గి, ప్రేమను పంచే వారి ధైర్యం పెరగాలని ప్రార్థించాలని యాత్రికులను కోరారు.

హైదరాబాద్,
బుధవారం,
మే 20, 2026

## విజయ్ ప్రభుత్వం ఎప్పుడైనా కూలిపోవచ్చు:స్టాలిన్

ఇంటర్నెట్ డెస్క్: రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన విజయ్ ప్రభుత్వం గురించితమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే నేత ఎంకే స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. విజయ్ ప్రభుత్వం ఎప్పుడైనా కూలిపోవచ్చని, ముందస్తు ఎన్నికలకు సిద్ధం కావాలని డీఎంకే పార్టీ నేతలకు పిలుపునిచ్చారుపార్టీ జిల్లా కార్యదర్శుల సమావేశంలో మాట్లాడుతూ స్టాలిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ ఓటమి తాత్కాలికమేనని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఎప్పుడైనా కూలిపోవచ్చని అన్నారు. 2029 లోక్సభ ఎన్నికలతో పాటు ముందస్తు అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.





# ఏసీబీ వలలో అవినీతి తిమింగలం

## రూ.100 కోట్ల అక్రమాస్తుల గుర్తింపు! జలమండలి జీఎం ఇంట్లో కుప్పలుగా నోట్ల కట్టలు...కిలోల బంగారం

హైదరాబాద్ (మెట్రో న్యూస్): ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో రెడ్‌హిల్స్ జలమండలి జనరల్ మేనేజర్ అనంత్ లక్ష్మీకుమార్ ఇంట్లో ఏసీబీ అధికారులు చేపట్టిన సోదాలలో కిలోలకొద్ది బంగారం, పెద్ద ఎత్తున నోట్ల కట్టలు లభ్యమయ్యాయి. మంగళవారం ఉదయం తెల్లవారుజాము నుంచే హైదరాబాద్‌లోని ఆయన నివాసంతో పాటు బంధువుల ఇళ్లలో ఏకకాలంలో 8 ప్రాంతాల్లో సోదాలు జరిగాయి. మల్లాపూర్‌లోని జీఎం కుమార్ ఇంట్లో ఏసీబీ డీఎస్పీ మజీద్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భారీగా నగదును ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కుప్పలుగా ఉన్న నోట్ల కట్టలు చూసి అధికారులు విస్తుపోయారు. మార్కెట్ విలువ ప్రకారం ప్రాథమికంగా 100 కోట్ల రూపాయల ఆస్తులు ఉన్నట్లు ఈ సోదాలలో గుర్తించడం గమనార్హం.ఇంట్లో ఎక్కడ చూసినా నోట్ల కట్టలే దర్శనమివ్వడంతో..ఆ నగదు లెక్కింపునకు కౌంటింగ్ మెషీన్లను అధికారులు వినియోగించారు. దాదాపు రూ.1.20 కోట్ల నగదు, 1.5 కిలోల బంగారు ఆభరణాలు, 2.5 కిలోల వెండిని స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. నిజామాబాద్‌లో 3 ఎకరాల వ్యవసాయ భూమి, హైదరాబాద్‌లోని ఓ గేటెడ్ కమ్యూనిటీలో మూడు ఫ్లాట్‌లు,6 ఓపెన్ ప్లాట్లను అధికారులు గుర్తించినట్టు తెలుస్తోంది.బ్యాంకు లాకర్లను ఓపెన్ చేసి మరిన్ని ఆస్తులను గుర్తించేందుకు ఏసీబీ అధికారులు సిద్ధమయ్యారు. మల్లాపూర్‌లోని కుమార్ నివాసంలో 2 కార్లను సీజ్ చేశారు. గత నెలలో తన కుమార్తె వివాహాన్ని కుమార్ అంగరంగ వైభవంగా జరిపించారు. వివాహం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసినట్లు ప్రచారం జరగడంతో ఏసీబీ దాడులు నిర్వహించింది.



## ప్రభుత్వ ఉద్యోగాలకు వయోపరిమితి పెంపు

- 34 నుంచి 44 ఏళ్లకు పెంపు
- నిరుద్యోగుల వినతుల మేరకు ఉత్తర్వులు
- ఏడాది పాటు వచ్చే అన్ని నోటిఫికేషన్లకు వర్తింపు
- నియామకాల ఆలస్యం వల్ల నష్టపోయిన అభ్యర్థులకు లబ్ధి
- యూనిఫాం సర్వీసుల ఉద్యోగాలకు పెంపు వర్తించదు

హైదరాబాద్ (మెట్రో న్యూస్): ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న వారికి రేవంత్ సర్కారు శుభవార్త చెప్పింది. సర్కారు కొలువులకు సంబంధించి గరిష్ట వయోపరిమితిని సవరిస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గరిష్ట వయోపరిమితిని 44 ఏళ్లుగా నిర్ధారిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు 34 ఏళ్ల వయసున్న వారే ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులుగా ఉండేవారు. తాజా ఆదేశాలతో 44 ఏళ్ల వయసులోనూ నిర్దేశించిన ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పోస్టులకే ఈ సడలింపు వర్తిస్తుందని స్పష్టం చేసింది. యూనిఫామ్ సర్వీసుల విషయంలో 34 ఏళ్ల వయసు నిబంధనే కొనసాగుతుందని పేర్కొంది. ఈ ఉత్తర్వులు ఒక్క ఏడాదిపాటే అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది.




## స్వచ్ఛ తెలంగాణే లక్ష్యం

### భారత్ మిషన్ భేటీలో భట్టి

ఢిల్లీ (మెట్రో న్యూస్): దేశ రాజధానిలోని విజ్ఞాన్ భవన్‌లో, కేంద్ర గృహనిర్మాణ పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ అధ్యక్షతన నిర్వహించిన స్వచ్ఛ భారత్ మిషన్ జాతీయ సమీక్ష సమావేశానికి తెలంగా ణరాష్ట్రం తరఫున ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు హాజరయ్యారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు తోఖన్ సాహు, అరుణ్ సావో , కార్యదర్శి శ్రీనివాస్ కాకితాల,రూపా మిశ్రా తదితరులు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా పట్టణ పారిశుద్ధం, సుస్థిర వ్యర్థ నిర్వహణ, స్వచ్ఛ భారత్ మిషన్ అమలు పురోగతి వంటి అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో అన్ని రా(ష్ట్రాల మున్సిపల్ అడ్మిని(స్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున డిప్యూటీ సీఎం భట్టి వెళ్లారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్, సీఎంవో సెక్రటరీ మాణిక్ రాజ్, జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ తదితరులు పాల్గొని రా(ష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు.

# తరలింపు తప్పదు




## వీధి కుక్కలను కట్టడి చేయాలి సుప్రీం కోర్టు కీలక తీర్పు

ఢిల్లీ (మెట్రో న్యూస్): బహిరంగ ప్రదేశాల్లో వీధి కుక్కలను స్వేచ్ఛా విహారాన్ని కట్టడి చేయాలని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. వీధి కుక్కలపై గతంలో జారీ చేసిన కఠినమైన ఉత్తర్వులను కొట్టివేసేందుకు ధర్మాసనం నిరాకరించింది. దీనికి సంబంధించి జంతు ప్రేమికులు, పలు సంస్థలు దాఖలు చేసిన రివ్యూ పిటిషన్లను కొట్టివేసింది. స్కూల్, కాలేజీ, రైల్వే స్టేషన్, బస్టాండ్ తదితర బహిరంగ ప్రదేశాల్లో వీధి కుక్కలు తిరగరాదని మంగళవారం తీర్పు చెప్పింది. వీధి కుక్కల సమస్యను జంతు సంక్షేమ అంశంగా కాకుండా.. ప్రజల ప్రాణాల భద్రతకు సంబంధించిన అంశంగా పరిగణించాలని పేర్కొంది. స్టెరిలైజేషన్ తర్వాత మళ్లీ అదే వీధిలో వదిలిపెట్టకుండా... జంతు సంరక్షణ కేంద్రాలకే పరిమితం చేయాలని చెప్పింది. నినిజాతీయ జంతు సంక్షేమ బోర్డు రూపొందించిన నియమావళిని సమర్థవంతంగా అమలు చేయడం కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు సూచించింది. ప్రతి జిల్లాలో కనీసం ఒక పూర్తి స్థాయి యానిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని స్పష్టం చేసింది. జనాభాను దృష్టిలో ఉంచుకొని అవసరమైతే జిల్లాలో ఈ కేంద్రాల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించింది. ఇక రేబిస్ బారిన పడిన లేదా మానవుల ప్రాణాలకు ముప్పుగా పరిణమించే ప్రమాదకర కుక్కల విషయంలో చట్టబద్ధంగా అనుమతించిన చర్యలు తీసుకోవచ్చని తెలిపింది.



## బండి భగీరథ్ కేసులో మరో సిట్

### జడ్జిపై సోషల్ మీడియా ట్రోల్స్‌పై దర్యాప్తు

హైదరాబాద్ (మెట్రో న్యూస్): బండి భగీరథ పోక్సో కేసులో ప్రభుత్వం మరో సిట్ ఏర్పాటు చేసింది. హైకోర్టు మహిళా జడ్జిపై సోషల్ మీడియాలో అనుచిత పోస్టులపై దర్యాప్తు కోసం ఈ ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటైంది. జాయింట్ సీపీ శ్వేత నేతృత్వంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సిట్ సోషల్ మీడియా పోస్టులపై పూర్తిస్థాయి దర్యాప్తు జరగనుంది. జడ్జిపై అనుచిత పోస్టుల వ్యవహారంలో ప్రధాన నిందితుడు దామోదర్‌ను పోలీసులు ఇప్పటికే అదుపులోకి తీసుకున్నారు. మరికొందరిపై సైతం పోలీసుకు కేసు నమోదు చేశారు. బండి భగీరథకు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే, జడ్జి భర్తకు బార్ కౌన్సిల్ చైర్మన్ పదవిస్తారని సోషల్ మీడియాలో ప్రచారం జరగడం గమనార్హం.

## కవాడిగూడలో మహిళ దారుణ హత్య



హ్యైదరాబాద్ (మెట్రోన్యూస్): హైదరాబాద్ నగరంలోని గాంధీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కవాడిగూడలో ఓ మహిళ దారుణ హత్యకు గురైంది. కవాడిగూడలోని రత్నదీప్ బిల్డింగ్ నాలుగో అంతస్తులో శ్వేత అనే మహిళను గుర్తుతెలియని వ్యక్తి కత్తితో పొడిచి హత్య చేసి పరార య్యాడు.. సమాచారం అందుకున్న వెంటనే గాంధీనగర్ పోలీసులు, క్లూస్ టీం సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఘటనకు సంబంధించిన ఆధారాలను సేకరిస్తూ దర్యాప్తు చేపట్టారు.




## గిడ్డంగులనిర్మాణం కోసం ఎంఓయూ

హైదరాబాద్ (మెట్రో న్యూస్): తెలంగాణ ఆగ్రోస్, తెలంగాణ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ల మధ్య ఎంఓయూ కుదిరింది. వ్యవసాయ, సహకార మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సమక్షంలో ఇరు సంస్థలు ఎంఓయూ కుదుర్చుకున్నాయి. 23ఎకరాల ప్రభుత్వ భూమిలో టీజీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ సొంత నిధులతో 85వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం తో ఆధునిక గిడ్డంగులను నిర్మించనుంది. నిర్మాణ పనులను 15నెలల్లో పూర్తి చేయాలనీ లక్ష్యంగా నిర్ణయించారు.మంత్రి తుమ్మల మాట్లాడుతూ రైతులు తమ పంట ఉత్పత్తులను సురక్షితంగా నిలవచేసుకునేందుకు గిడ్డంగులు ఎంతో ఉపయోగ పడుతాయని తెలిపారు. అలాగే ప్రభుత్వ భూములను అక్రమణాల నుంచి రక్షించడంలో కూడా ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన భూసేకరణ ప్రక్రియ

### పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ (మెట్రో న్యూస్): పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో సీఎం సమావేశమయ్యారు. ఉమ్మడి పాలమూరు జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి పలు కీలక సూచనలు చేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు సహా జిల్లాలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి కూడా వీలయినంత త్వరగా భూసేకరణ పూర్తి చేయాలన్నారు. నిభూసేకరణ నిధుల విషయంలో జాప్యం జరగకుండా వెంటనే చెల్లింపులు జరిగేలా చూస్తామన్నారు. జిల్లాలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ బిల్లులను చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.
ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులపై సంబంధిత జిల్లా అధికారులతో జిల్లా మంత్రులు సమీక్ష నిర్వహించి ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఈ భేటీలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, మధుసూదన్ రెడ్డి, మేఘా రెడ్డి, రాజేశ్ రెడ్డి, వంశీకృష్ణ, వీర్లపల్లి శంకరయ్య, బండ్లకృష్ణమోహన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పాల్గొన్నారు.

కృషితోనాస్తి దుర్భిక్షం

మెట్రో ఈవెనింగ్స్

4, హైదరాబాద్ బుధవారం మే 20, 2026

# కాంగ్రెస్‌కి ఆక్సిజన్... దక్షిణం గాలులు ఏ వైపు ?

## //ఎడిటోరియల్//

కాంగ్రెస్ పార్టీకి ఎంతో సంక్లిష్టమైన పరిస్థితులు ఉన్న వేళ వేసవి వడగాలుల నుంచి భారీ ఉపశమనం మాదిరిగా దక్షిణం నుంచి నైరుతి పవనాలు వీస్తున్నాయి. చల్లని వాతావరణాన్ని తీసుకుని వచ్చి ఆశావహంగా ఉంచుతున్నాయి. కాంగ్రెస్ గడచిన పన్నెండేళ్లుగా రాజకీయంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంది. 2014లో 47 మాత్రమే ఎంపీ సీట్లు దక్కి ప్రతిపక్ష స్థానం కూడా లేకుండా పోయింది. 2019లో చూస్తే ఆ నంబర్ కాస్తా 50 ప్లస్ అయినా అదే సీన్ రిపీట్ అయింది. కానీ 2024 లో మాత్రం సెంచరీకి దగ్గరగా కాంగ్రెస్ ఎంపీలు పెరిగారు. దాంతో పాటు ఇండియా కూటమికి 240 ప్లస్ ఎంపీలు రావడంతో అధికారానికి ఆమడ దూరంలోకి వచ్చామన్న తృప్తి కలిగింది.దయా దక్షిణం :కానీ ఇంతలోనే గత రెండేళ్ళుగా జరిగిన అనేక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కి చేదు ఫలితాలు వరసగా వచ్చాయి. హర్యానా మహారాష్ట్ర, ఢిల్లీ, బీహార్ ఇలా ఎక్కడ చూసినా కాంగ్రెస్ కి చుక్కెదురు అయింది. ఈ ఏడాది మాత్రం కాంగ్రెస్ కి మంచి బోణీ అయితే అందింది. అయిదు రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలు జరిగితే దక్షిణ భారతం కాంగ్రెస్ ని పూర్తిగా కాపు కాసింది. కేరళంలో కాంగ్రెస్ బంపర్ విక్టరీ కొట్టి అధికారం దక్కించుకుంది. అయాచితంగా తమిళనాడులో టీవీకే గెలిచినా కాంగ్రెస్ మద్దతు అవసరం పడడంతో అక్కడ కొత్త మిత్రుడు దొరికినట్లు అయింది. దాంతో ఒక్క ఏపీ తప్ప సౌత్ మొత్తం కాంగ్రెస్ చేతిల్లోకి వచ్చినట్లు అయింది. ఆ విధంగా దక్షిణం కాంగ్రెస్ కి ఆక్సిజన్ పొలిటికల్ గా ఇచ్చినట్లు అయింది. భారీ ఎంపీ సీట్లతో : ఇక దక్షిణంలో 129 ఎంపీ సీట్లు ఉంటే ఇందులో ఏపీలో 25 తప్ప మిగిలిన చోట్ల కాంగ్రెస్ ఆధిపత్యం రాజకీయంగా కొనసాగుతోంది. అంటే వందకు పైగా ఎంపీ సీట్లలో ధీమా కాంగ్రెస్ కి వచ్చింది అన్న మాట. ఈ దక్షిణం గాలులు ఇపుడు ఉతరంగా బలంగా వీచాల్సిన అవసరం ఉంది అని అంటున్నారు. ఎందుకంటే రానున్న రెండేళ్ళలో వరసగా దేశంలోని డజన్ కి పైగా రాష్ట్రాలలో అసెంబ్లీలకు ఎన్నికలు ఉన్నాయి. 20276లో అందులో 80 ఎంపీ సీట్లు ఉన్న యూపీ అలాగే ఉత్తరాఖండ్, గుజరాత్, పంజాబ్, గోవా, మణిపూర్, హిమాచల్ ప్రదేశ్ ఉంటే 2028లో త్రిపుర, మేఘాలయా, నాగాలాండ్, కర్ణాటక తెలంగాణా చత్తీస్ ఘడ్, మిజోరాం, మధ్య ప్రదేశ్, రాజస్థాన్ వంటివి ఉన్నాయి. ఇందులో ఉత్తరాది పశ్చిమ ఈశాన్య రాష్ట్రాలు ఎక్కువగా ఉన్నాయి. దక్షిణ భారతంలో తెలంగాణా కర్ణాటక ఉన్నాయి. మరి దక్షిణం వైపు నుంచి బలంగా వీస్తున్న కాంగ్రెస్ అనుకూల పవనాలు ఉత్తరం నుంచి పశ్చిమం వైపుగా అలాగే ఈశాన్యం వైపుగా వీచి హస్తం పార్టీకి సమస్తమైన రాజకీయ లాభాలను కలిగిస్తాయా అన్న చర్చ సాగుతోంది. కాంగ్రెస్ కి మొగ్గు :ఇక దేశంలో మెల్లగా మార్పు వస్తోంది అని అంటున్నారు. అది 2027 అసెంబ్లీ ఎన్నికల నుంచి స్టార్ట్ అవుతుందని అంటున్నారు. ఈసారి యూపీ అసెంబ్లీ ఎన్నికలు బీజేపీకి అంత సులువు కాదని అంటున్నారు. అలాగే ఉత్తరాఖండ్ కానీ మధ్యప్రదేశ్, రాజస్థాన్ కానీ బీజేపీకి టఫ్ ఫైట్ గానే ఉండొచ్చు అన్నది ఒక విశ్లేషణగా ఉంది. ఈశాన్య రాష్ట్రాలలో చూస్తే ఒక చోట వ్యతిరేకత మొదలైతే అది అంతటా వ్యాపిస్తుంది. గుజరాత్ లో మాత్రం బీజేపీ బలంగానే ఉంది. పంజాబ్ లో కాంగ్రెస్ కే ఈ రోజుకీ బలం ఉంది. ఆప్ వీక్ అయితే తప్పకుండా అది కాంగ్రెస్ కే ప్రయోజనం చేకూరుస్తుంది అని అంటున్నారు. మొత్తానికి చూస్తే రాహుల్ గాంధీలో రోజు రోజుకీ ధీమా అయితే పెరుగుతోంది. చూడాలి మరి సౌత్ నుంచి అందుకున్న ఆక్సిజన్ తో కాంగ్రెస్ రేపటి భారతంలో ఏ రకంగా తన బలాన్ని పెంచుకుంటుందో.

## మూన్నాళ్ల ముచ్చ


మెట్రో డైలీ

ఒక రాయి గుడిలోకి శిల్పంలా వెళ్లి..
దేవుడై పూజలందుకుంటోంది
నిత్యం గుడికి వెళ్లి పూజలు చేసే మనిషి..
బండరాయిలా మారి బయట తిరుగుతున్నాడు !
అందాన్ని వదిలి అమ్మ..
బిడ్డకు జన్మనిచ్చి సపర్యలు చేస్తుంది
అందమైన భార్య కోసం అమ్మను వదిలి..
ఆలికి సపర్యలు చేస్తాడు మగాడు !
అత్తారింట్లో అల్లుడు..
ఒక్క మాట పడినా భగ్గుమంటాడు
అత్తారింటికి చేరిన కోడలు..
నిత్యం మాటలు తలవంచి పడుతోంది !
ఈ రోజు నన్ను కాపాడుకుంటే..
రేపు నిన్ను కాపాడతానంటుంది డబ్బు
ఈ రోజు నన్ను తెలివిగా వాడుకుంటే..
రేపు నిన్ను ఉన్నతికి తెస్తానంటోంది టైమ్ !
తాగుబోతు మద్యం మాత్రమే తాగడు..
కుటుంబ ఆరోగ్యం, గౌరవం..
మర్యాద, అభిమానం అన్నీ..
అంగట్లో అమ్మేసి తూగుతుంటాడు !
రంగుల బట్టల జేబులు..
నింపుకోవడానికి పోరాటం చేస్తాం
చివరకు జేబుల్లేని తెల్ల వస్త్రన్ని..
తయారు చేసినోడు అమ్మేస్తాడు..
కొన్న వాడు అసలే ధరించడు
ధరించిన శవానికి తెలిసే వీలులేదు..
ఇదే కదా మూన్నాళ్ల ముచ్చటైన జీవనం !

– మధుపాళీ, 9949700037

# ప్రేగు వాపు సంబంధ వ్యాధులు ప్రమాదకరం

## మెట్రో తెలంగాణ చావడి








ప్రపంచవ్యాప్తంగా "ప్రేగు వాపు సంబంధ (తాపజనక) వ్యాధులు" లేదా "ఇన్‌ఫ్లమేటరీ బొవెల్ డిసీజెస్" క్రమంగా పెరగడం ఒక ప్రజారోగ్య హెచ్చరికగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యమైన ప్రేగు వాపు వ్యాధుల్లో "అల్సరెటివ్ కోలిటిస్", "క్రోన్స్ వ్యాధి" వస్తాయి. ఈ ప్రేగు సంబంధ వ్యాధుల బారిన పడడంతో కుటుంబాలు ఆర్థిక పతనం కావడమే కాకుండా దీర్ఘకాలిక చికిత్సల అవసరం అవుతాయి. పాశ్చాత్య దేశాల్లో ఆహారపు అలవాట్ల కారణంగా అధికంగా నమోదు అవుతున్న ప్రేగు వాపు వ్యాధులు నేడు ఆసియా దేశాలకు కూడా క్రమంగా విస్తరించడం గమనిస్తున్నాం. వయో పరిమితులు లేని ఈ వ్యాధులను నిర్లక్ష్యం చేసినా, రోగ నిర్ధారణ ఆలస్యం అయినా ప్రమాదకరంగా మారుతుంది. ప్రపంచ ప్రేగు వాపు వ్యాధుల దినం-2026 ఇతివృత్తం: ప్రేగు వాపు సంబంధ వ్యాధుల పట్ల సంపూర్ణ అవగాహన కలిపించడానికి ప్రతి ఏట 19 మే రోజున "ప్రపంచ ప్రేగు వాపు వ్యాధుల దినం" లేదా "వరల్డ్ ఇన్‌ఫ్లమేటరీ బొవెల్ డిసీజ్ డే" పాటించడం ఆనవాయితీగా మారింది. 2026 ప్రపంచ ప్రేగు వాపు వ్యాధుల దినం ఇతివృత్తంగా "సరిహద్దులు లేని ప్రేగు వాపు వ్యాధులు : అందరికీ ఆరోగ్య సురక్ష" అనబడే అంశాన్ని తీసుకున్నారు. ప్రారంభంలోన రోగ నిర్ధారణ చేసుకోవడం ఒక ఉత్తమమైన మార్గంగా నిలుస్తుంది. అన్ని అపోహలను అధిగమించి పది మందిలో ప్రేగు వాపు వ్యాధుల పట్ల చర్చించుకోవడం వల్ల అవగాహన పెరుగుతుంది. ప్రేగు వాపు వ్యాధులకు కారణాలు, రోగ లక్షణాలు, నివారణ మార్గాలు: సాధారణంగా మనం తీసుకునే ఆహారమా మన ఆరోగ్యానికి లేదా అనారోగ్యానికి కారణంగా నిలుస్తుంది. కొవ్వులు, చక్కెరలు, రిఫైన్డ్ పిండి పదార్థాలు, తీపి శీతలపానీయాలు, జంతు సంబంధ ఆహారాలు, ఆల్కహాల్ సేవనం, నిల్వ ఉంచడానికి లేదా రంగులు రావడానికి ఆహార పదార్థాల్లో కలిపే రసాయాలు అతిగా వాడడం, అధిక కారం ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల ప్రేగు వాపు వ్యాధులు పెరుగుతాయి. తాజా పండ్లు, మొలకలు, కూరగాయలు, పీచు పదార్థాలు, అధికంగా నీరు తాగడం, కలిగిన ఆహార పదార్థాలు ఆరోగ్య ప్రదాయినిలుగా నిలుస్తాయి. ప్రేగు వాపు వ్యాధుల లక్షణాల్లో ప్రేగుల్లో అల్సర్లు లేదా పుండ్లు ఏర్పడడం, మలంలో రక్తం పడడం, బరువు తగ్గడం, కడుపు నొప్పి, దీర్ఘకాలం పాటు విరోచనాలు కావడం, అలసట, ప్రేగు గోడల కణజాలం వాపు కనిపించడంతో లాంటివి కనిపిస్తాయి. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది. మన జీవనశైలి మన రోగ నిరోధకతను ప్రభావితం చేస్తుంది. రోగ చికిత్స కన్న రోగ నివారణే మిన్న అనే నినాదం మన నిత్య మంత్రం కావాలి. ప్రేగు పడవాపు వ్యాధుల కట్టడికి ఆహార నియమాలను పాటిస్తూ, దురలవాట్లకు దూరంగా ఉంటూ సుఖ జీవనయానం చేయాలి. ఆరోగ్యకర పౌర సమాజ స్థాపనకు మన వంతు బాధ్యతలను నిర్వహించాలి.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

## మెట్రో ఇలవేల్పు

# మహిళా రూపంలో దర్శనమిచ్చే హనుమ-ప్రపంచంలోనే ఏకైక క్షేత్రం







## గిరిజాబంధ్ మందిర్ విశేషాలివే!

సాధారణంగా హనుమంతుడు అన్ని ఆలయాల్లో ఒంటరిగానే దర్శమిస్తాడు. వేద విద్యాభ్యాసం కోసం సువర్చలను వివాహం చేసుకున్నప్పటికీ హనుమ ఎక్కడ సతీ సమేతంగా కూడా దర్శనమివ్వడు. హనుమ ప్రతిచోటా బ్రహ్మచారిగా, పురుష రూపంలోనే పూజలందుకుంటాడు. కానీ, ఒక చోట మాత్రం హనుమంతుడు మహిళా రూపంలో భక్తులకు దర్శనమిస్తాడు.

మాతా హనుమాన్ మందిర్

ఆజన్మ బ్రహ్మచారి అయిన హనుమను మహిళా రూపంలో అలంకరించి మాతా హనుమాన్‌గా పూజించే ఆలయమే గిరిజాబంధ్ హనుమాన్ క్షేత్రం. ప్రపంచంలో హనుమ మహిళా రూపంలో దర్శనమిచ్చే ఏకైక క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన ఈ ఆలయం ఛత్తీస్‌గఢ్‌లోని రతన్‌పూర్‌లో ఉంది. ఈ ఆలయంలో హనుమంతుడు మహిళా రూపంలో భక్తులకు దర్శనమిస్తాడు. సుమారు 10,000 సంవత్సరాల ప్రాచీన చరిత్ర కలిగిన ఈ ఆలయ స్థల పురాణం గురించి తెలుసుకుందాం.





ఆసక్తి కలిగించే హనుమ స్వరూపం

హనుమంతుడు అనగానే మనకు గుర్తొచ్చే పరాక్రమ రూపానికి భిన్నంగా,మాతృత్వంతో కూడిన మహిళా రూపంలో స్వామి దర్శనమివ్వడం నిజంగా విశేషం. ఛత్తీస్‌గఢ్‌లోని రతన్‌పూర్ మహా మాయా దేవి క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. అటువంటి శక్తి పీఠం ఉన్న చోట హనుమంతుడు కూడా మహిళా రూపంలో ఉండటం వెనుక ఆసక్తికరమైన చరిత్ర ఉంది. అదేమిటో చూద్దాం.

స్థల పురాణం

పూర్వం ఈ ప్రాంతాన్ని పరిపాలించే పృథ్వీదేవజు అనే రాజుకు కర్మ వశాత్తు కుష్ఠ వ్యాధి సోకింది. అప్పుడు ఆ రాజు కుష్ఠ వ్యాధి నుంచి విముక్తి కోసం హనుమంతుని ప్రార్థిస్తాడు. కొన్ని రోజుల తర్వాత హనుమంతుడు రాజుకు స్వప్నంలో కనిపించి, తన విగ్రహం ఉన్న ఉనికిని తెలుపుతాడు. హనుమ తన విగ్రహాన్ని వెతికి తీసుకు వచ్చి ఆలయాన్ని నిర్మించమని రాజును ఆదేశించాడంట.హనుమ చెప్పిన ప్రకారం పృథ్వి రాజు సైన్యాన్ని పంపించి వెతికించగా హనుమ చెప్పిన ప్రదేశంలో మహిళా రూపంలో ఉన్న వానరవీరుడి విగ్రహం లభించిందం!

విగ్రహ ప్రతిష్ఠ చేసి ఆలయం నిర్మించిన పృథ్వీరాజు సైన్యం తెచ్చిన విగ్రహాన్ని చూసి పృథ్వీరాజు ముందు కొంత ఆశ్చర్యపోయినా, హనుమంతుని లీలావిశేషాలపై ఉన్న నమ్మకంతో గొప్ప ఆలయాన్ని నిర్మించి మహిళా రూపంలో వానరవీరుని విగ్రహాన్ని ప్రతిష్ఠించాడం! ఆనాటి నుంచి ఈనాటి వరకు హనుమ ఈ గిరిజాబంధ్ ఆలయంలో మహిళా రూపంలోనే పూజలందుకుంటున్నాడు.

ఆలయ విశేషాలు

గిరిజాబంధ్ హనుమాన్ ఆలయంలో మహిళా రూపంలో ఉన్న ఆంజనేయ స్వామి భుజాల మీద రామలక్ష్మణులు ఉంటారు. ఆలయంలో హనుమ మూలమూర్తి మహిళ ధరించే కుంకుమ, ముక్కుపుడక, కొంగు తదితర అలంకరణలతో శక్తిస్వరూపిణిగా దర్శనమివ్వడం విశేషం. స్వామి పాదాల కింద అహిరావణుడు, మహిరావణుడు అణచి వేయబడి ఉంటారు.

పూజోత్సవాలు

గిరిజాబంధ్ హనుమాన్ ఆలయంలో ప్రతి రోజూ ఉదయం,మధ్యాహ్నం,సాయంత్రం త్రికాల పూజలు జరుగుతాయి. మంగళవారం, శనివారం స్వామికి ప్రత్యేక అభిషేకాలు, హారతులు నిర్వహిస్తారు. ఇక శ్రీరామనవమి, హనుమజ్జయంతి వంటి పర్వదినాలు ఇక్కడ పెద్ద ఎత్తున నిర్వహిస్తారు.

దర్శన ఫలం

హనుమంతుడు మహిళా రూపంలో దర్శనమిచ్చే ఈ ఆలయంలో స్వామికి సింధూర పూజ జరిపించుకోవడం వల్ల సకల శుభాలు చేకూరుతాయని విశ్వాసం.అలాగే ఆంజనేయ స్వామికి ప్రీతికరమైన తమలపాకు పూజ చేయించడం వల్ల కార్యసిద్ధి, శత్రుజయం కలుగుతాయని అంటారు. సంతానం లేని వారు, మొండి వ్యాధులతో బాధపడేవారు గిరిజాబంధ్ హనుమాన్ ఆలయంలో మహిళా రూపంలో ఉన్న ఆంజనేయ స్వామిని దర్శించుకుంటే సత్వర ఫలితం ఉంటుందని భక్తుల నమ్మకం.

## కొనుగోలు చేసిన వరి ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలి

**మిల్లులకు ధాన్యంతో వచ్చిన లారీలను త్వరగా అన్లోడ్ చేసి పంపించాలి**

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**



జగిత్యాల జిల్లా/పెగడపల్లి, మే 19 (మెట్రో న్యూస్) : కొనుగోలు చేసిన వరి ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలనీ, మిల్లులకు ధాన్యంతో వచ్చిన లారీలను త్వరగా అన్లోడ్ చేసి పంపించాలి అని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలనే ఉదేశ్యంతో పెగడపెల్లి మండలం నంచర్ల, దేవి కొండ, రాం నగర్ గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎండపెల్లి మండల కేంద్రంలోని వాయుపుత్ర రైస్ మిల్, గుల్ల కోట గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్. మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. రైస్ మిల్లులలో ధాన్యం నిల్వలు, మిల్లింగ్ ప్రక్రియ, లోడింగ్, అన్లోడింగ్ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ పరిశీలించి సంబంధిత అధికారులను, మిల్లర్లను వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిల్లుల వద్ద ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు. అలాగే రైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, డి సి ఎస్ ఓ జితేందర్ రెడ్డి, తహసీల్దార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న నిల్వలకు రంగాపూర్

# ఐజీ గోదాం సిద్ధం

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

మెట్రో న్యూస్ పెద్దపల్లి బ్యూరో. జిల్లాలో ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన మొక్కజొన్న నిల్వ కోసం రంగాపూర్‌లో అదనపు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న గోదాములకు అదనంగా పెద్దపల్లి మండలం రంగాపూర్‌లోని ఐజి గోదాంలో 5 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యాన్ని సిద్ధం చేసినట్లు ఆయన వెల్లడించారు. మంగళవారం రంగాపూర్‌లోని ధాన్యపు గోదాములను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బుధవారం నుంచి పెద్దపల్లి జిల్లాలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల నుండి రంగాపూర్ ఐజి గోదాంకు మొక్కజొన్నల తరలింపు ప్రక్రియను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. నిల్వ ప్రక్రియ వేగంగా సాగడానికి, ఎలాంటి అంతరాయం కలగకుండా



చూసుకోవడానికి అవసరమైన సంఖ్యలో హమాలీలను ముందస్తుగానే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మొక్కజొన్న కొనుగోలు, రవాణా, అలాగే నిల్వ ప్రక్రియలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో నిర్వహించాలని, ఎక్కడా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గోదాముల వద్ద అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించి, నిల్వ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో సంచలన తీర్పు....

**పది మంది నిందుతులకు**

**యావజ్జీవకారాగార(జీవిత ఖైదు) శిక్ష,**

**నేరం చేస్తే శిక్షలు తప్పవు,**

**శిక్షలతోనే సమాజంలో మార్పు,**

**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.**



రాజన్న సిరిసిల్ల, మెట్రో న్యూస్ బోయినపల్లి పోలీస్ స్టేషన్ లో నమోదైన హత్య కేసులో పది(10) మంది నిందుతులకు యావజ్జీవకారాగార (జీవితఖైదు) శిక్ష,ఒక్కొక్కరికి 6500/- రూపాయల జరిమాన విధించినట్లు సోమవారం రోజున సిరిసిల్ల జిల్లా ప్రధాననాయమూర్తి నీరజ కీలక తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్లను,కోర్టు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అభినందించారు.బోయినపల్లి మండలం స్థంబంపల్లి గ్రామానికి చెందిన తునికి లక్ష్మీనారాయణకి ఇద్దరు కుమారులు చిన్న కుమారుడు అయినటువంటి మహేష్ అదే గ్రామానికి చెందిన బొంగానీ పరిశరాములు యొక్క కూతురు ఒకరికొకరు ప్రేమించుకున్నారు.ఇట్టి విషయం నచ్చని అమ్మాయి వాళ్ళ కుటుంబ సభ్యులు, బంధువులు( పది మంది) కలిసి అబ్బాయి వల్ల ఇంటి మీదకి గొడవకి పోయి అబ్బాయి కుటుంబ సభ్యులను కట్టెలతో రాడ్ లతో మరియు చేతులతో కొట్టగా అబ్బాయి తండ్రి అయినటువంటి తునికి లక్ష్మీనారాయణకి బాగా గాయాలు అయ్యి చనిపోయాడు.ఇట్టి కేసులో మృతిని భార్య అయిన తునికి విజయ పిర్యాదు మేరకు బోయినపల్లి పోలీసులు కేసు నమోదు చేసి పది మంది నిందుతులను రిమాండ్ కి తరలించారు.అప్పటి వేములవాడ రూరల్ సీఐ నవీన్ కుమార్ గారు కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా,ఈకేసు విచారణ దశలో అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్,కోర్టు మానిటరింగ్ ఎస్సై రవీంద్ర నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ సరేష్ కుమార్ , రాజేంద్ర ప్రసాద్ , కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్ లు కోర్టులో 20 మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరపున గత పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ గారు వాదించారు.శాస్త్రీయ ఆధారాలు మరియు సాక్ష్యాలను పరిశీలించిన గౌరవ న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో 10 మంది నిందుతులకు జీవిత ఖైదుతో పాటు ఒక్కొక్కరికి 6500/- రూపాయల జరిమానా విధించడం జరిగింది.సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని, శిక్షల ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ సమన్వయంతో వ్యూహాత్మకంగా న్యాయ విచారణ, న్యాయ నిరూపణ నిర్వహించి నిందితులకు తప్పనిసరిగా శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు.పై కేసుల్లో నిందితులకు శిక్ష పడటంలో కృషి చేసిన అదనపు ఎస్పీ చంద్రయ్య, పీపీలు పెంట శ్రీనివాస్, అప్పటి ,ప్రస్తుత సి.ఐ లు నవీన్ కుమార్, శ్రీనివాస్, సిఎంఎస్ ఎస్ఐ రవీందర్ నాయుడు, బోయినపల్లి ఎస్ ఐ రమాకాంత్,కోర్ట్ మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్,కోర్టు కానిస్టేబుల్ సరేష్ , రాజేంద్ర ప్రసాద్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత ఆరోగ్య సమస్యలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ**

కరీంనగర్, బ్యూరో మెట్రో న్యూస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపును సద్వినియం చేసుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. మంగళవారం పీవో డీటిటీ డాక్టర్ ఉమాశ్రీ కలిసి అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హౌసింగ్ బోర్డ్ పరిధిలోని సదాశివపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపును సందర్శించారు. ఈ సందర్భంగా క్యాంపులో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవలను వారు పరిశీలించారు. గ్రామ ప్రజలు క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు స్క్రీనింగ్ పరీక్షలు ఎంతో అవసరమని



తెలిపారు. ప్రజలు ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత ఆరోగ్య పరీక్షలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే క్యాంపులో పాల్గొన్న ప్రజలకు క్యాన్సర్ వ్యాధి లక్షణాలు కలిగిన వారు-2, బిపి-27, షుగర్ వ్యాధి లక్షణాలు కలిగిన వారు-14 మందిని గుర్తించినారు. నివారణ చర్యలు, సమయానికి పరీక్షలు చేయించుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఇట్టి కార్యక్రమంలో 14 సంవత్సరములు నిండిన బాలికలకు హ్యూ వ్యాక్సిన్ కూడా వేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పీవో ఎన్‌సీడీ డాక్టర్ విప్లవ శ్రీ, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్, ఎన్ సి డి కోఆర్డినేటర్ పోచయ్య, జీవన్ రెడ్డి ,నిజూ, మరియు ఇతర వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణలో మెడికల్ షాపుల బంద్ ను తీవ్రంగా వెతిరేకిస్తున్న రిజిస్టర్ ఫార్మసిస్టులు

**ఫార్మాసిస్ట్ సంక్షేమ సంఘం 370/12**



మెట్రో ప్రతినిధి నల్లబెల్లి మండలం మే 19తెలంగాణ రాష్టంలో ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న మెడికల్ షాపుల బందుకు ఫార్మాసీస్ట్ సంక్షేమ సంఘం 370/12 తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బత్తిని సత్యనారాయణ గౌడ్, గాదం సురేష్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు తెలిపారు.ప్రజలకు అవసరమైన ఔషధాల సరఫరా నిరంతరం కొనసాగడం ప్రతి మెడికల్ షాప్ యాజమాన్యపు సామాజిక బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. మెడికల్ షాపులు బంద్ చేయడం వల్ల సాధారణ ప్రజలు, ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. అలాగే, ఫార్మసీ చట్టాలను ప్రతి మెడికల్ షాప్ ఫార్మసిస్టులు కలిగిన యాజమాన్యం గౌరవించాల్సిన బాధ్యత ఉందని స్పష్టం చేశారు. ఫార్మసీ సర్టిఫికెట్ను కిరాయికి తీసుకుని మెడికల్ షాపులు నిర్వహించడం చట్ట విరుద్ధమని మెడికల్ షాపులు నిర్వహిస్తున్న యజమానులకు తెలియదా? అని ఆయన ప్రశ్నించారు.నిజమైన అర్హత కలిగిన ఫార్మాసిస్ట్ పర్యవేక్షణలోనే మెడికల్ షాపులు నడవాలని, ఫార్మసీ వృత్తి గౌరవాన్ని కాపాడాల్సిన అవసరం ఉంది అన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ కేవలం వ్యాపార ప్రయోజనాల కోసం ఫార్మసీ సర్టిఫికెట్లను దుర్వినియోగం చేయడం సమాజనికి హానికరమని తెలిపారు.

ప్రభుత్వం మరియు సంబంధిత అధికార సంస్థలు అనధికారికంగా నిర్వహిస్తున్న మెడికల్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫార్మాసిస్ట్ సంక్షేమ సంఘం 370/12 డిమాండ్ చేసింది.బత్తిని సత్యనారాయణ గౌడ్ ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులుకురుమ శంకర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగాదం సురేష్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు

## కాశీబుగ్గ ఓ సిటీ సీతా రామాంజనేయ

# ఆలయ ధర్మకర్తల కమిటీ ఎన్నిక





ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో చీఫ్ మెట్రో ఈవినింగ్ న్యూస్ మే (19 )వరంగల్ జిల్లా కాశిబుగ్గ ఓసిటి లో ఉన్న సీతారామాంజనేయ దేవస్థానం ఉప దేవాలయాలకు గాను తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ , మాజీ మ్మెల్సీ కొండా మురళిధర్ రావు ఆదేశాల మేరకు ,దేవాదాయ శాఖ, ధర్మకర్తల కమిటీ నియమించారు . ఆలయ ధర్మకర్తలుగా పోతన లక్ష్మీనరసయ్య, దాసరి రాజేష్ , వెలిశాల మధుమతి, పోతన ,కుడికాల కోటి ,లకుం భాస్కర్,ఎస్ ఆఫీస్సయో సభ్యుడిగా పురోహితుడు ,కాందూరి మధు చార్యులను నియమించారు ఈ ఆలయ కమిటి రెండు సంవత్సరములు ఆలయ ఈవో కమిటీ సభ్యులందరికీ ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది, ఈ పదవి కాలం రెండు సంవత్సరాల పాటు ఆలయంలో సేవలు అందిచడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో అధికారులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు,

## ఈఏపీసెట్‌లో కృష్ణవేణి వికాస్ విద్యార్థుల ఘన విజయం

మెట్రో న్యూస్ గోదావరిఖని. టీజీ ఈఏపీసెట్-2026 ఫలితాల్లో గోదావరిఖనికి చెందిన కృష్ణవేణి వికాస్ జూనియర్ కాలేజీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో మెరుగైన ర్యాంకులు సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ, ఇంజనీరింగ్ విభాగాల్లో విద్యార్థులు సాధించిన ఈ విజయాలతో కళాశాల మరోసారి తన విద్యా ప్రతిష్టను చాటుకుంది. అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగంలో ఎం. సాత్విక 4585వ ర్యాంకు సాధించగా, మెహక్ ఫాతిమున్నిసా 21396వ ర్యాంకు పొందింది. అలాగే ఇంజనీరింగ్ విభాగంలో మహమ్మద్ అజీజ్ 23183, జి. సాయి హర్షిత్ 23675, సిహెచ్. వర్షిత్ 23900 ర్యాంకులు సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను యాజమాన్యం, అధ్యాపక బృందం ఘనంగా సన్మానించింది.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ రవికుమార్ నాగండ్ల మాట్లాడుతూ.. నాణ్యమైన బోధన, క్రమశిక్షణతో కూడిన అకాడమిక్ షెడ్యూల్, నిత్యనూతన అప్డేట్ స్టడీ మెటీరియల్, వారాంతపు పరీక్షలు మరియు ప్రత్యేక శిక్షణ తరగతులే ఈ అపార విజయాలకు ప్రధాన కారణమన్నారు. ఇంటర్మీడియట్ విద్యతో పాటే




ప్రారంభం నుంచే ఈఏపీసెట్ కోచింగ్ అందించడం వల్ల విద్యార్థుల్లో పోటీ ధోరణి పెరిగిందని ఆయన వివరించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల విద్యార్థులకు గత 13 సంవత్సరాలుగా అత్యున్నత స్థాయి విద్యను అందిస్తూ కృష్ణవేణి వికాస్ విద్యాసంస్థలు తమ విశ్వసనీయతను నిలబెట్టుకుంటున్నాయని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అనంతరం ప్రిన్సిపల్ ఎం. వెంకన్న మాట్లాడుతూ.. అధ్యాపకుల సమర్థవంతమైన బోధన, ప్రత్యేక తరగతులు, ముఖ్యంగా సగటు విద్యార్థులపై చూపిన ప్రత్యేక శ్రద్ధ ఫలితంగానే ఈ రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధ్యమయ్యాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయభేరి కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు నాగండ్ల జమున, రవికుమార్, వైస్ ప్రిన్సిపల్ నర్సింగరావుతో పాటు అధ్యాపకులు శ్రీనివాస్ (ఫిజిక్స్), మురళి (కెమిస్ట్రీ), సుధాకర్, నరేందర్ (మ్యాథ్స్), అనూష (బోటనీ), స్రవంతి (జువాలజీ) తదితరులు పాల్గొని విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందించారు.

## లిరైస్ మిల్లులో ధాన్యం దిగుమతుల తనఖీ



వలిగొండ మెట్రో న్యూస్: వలిగొండ మండల పరిధిలోని ముద్దాపురం సమీపంలోని న్యూ బాలాజీ రైస్ మిల్లును స్థానిక ఎంపిడిఓ జలంధర్ రెడ్డి మంగళవారం సందర్శించి దాన్యం దిగుమతులను తనిఖీ చేశారు. మిల్లుకు ఎన్ని లారీలు వచ్చాయో, ఎన్ని లారీలు దిగుమతులు చేశారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. లారీలు దిగుమతులు ఆలస్యం కాకుండా వెంట వెంటనే అన్‌లోడ్ చేయాలని యాజమాన్యాన్ని ఆదేశించారు. అన్‌లోడింగ్ ప్రక్రియలో ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే అధికారులకు తెలియజేయాలని, అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన వారికి తెలిపారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన చేసిన వాకిటి



వలిగొండ మెట్రో న్యూస్: వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామానికి చెందిన ఐలపాక నరసమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి మృతదేహాన్ని సందర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్, దామెర అంజయ్య, బుర్ర శ్రీశైలం, వేముల అనిల్ కుమార్, బోగారం ధర్మయ్య, పోలేపాక నరసింహ, బుర్ర శివ, పుట్టల కృష్ణ, నల్ల రాజు, చాడ నరసింహ, బొలుగుల రాజు, చాడ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి.

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి.**



మిర్యాలగూడ, మెట్రో న్యూస్ దామరచర్ల మండలం కల్లేపల్లి గ్రామంలో నిర్మాణం లో ఉన్న శ్రీ కల్లేపల్లి బంగారు మైసమ్మ తల్లి దేవస్థానం నిర్మాణ పనులను వేగవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. మంగళవారం ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తుల కోరికలు తీర్చే చల్లని తల్లి బంగారు మైసమ్మ తల్లి ఆలయం నిర్మాణ పనులు పూర్తిచేయాలని కోరారు స్థానిక ప్రజా ప్రతినిధులు ఆలయ కమిటీ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అధికారులు, కాంట్రాక్టర్ తో కలిసి గుడి నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం స్థానిక కాంగ్రెస్ నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కల్లేపల్లి బి ఆర్ ఎస్ పార్టీ ఉప సర్పంచ్ దీరావత్ హుస్సేన్ నాయక్ ని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బడుగులు ఇండ్ల నిర్మాణం చేయవద్దా

**ఇండ్ల నిర్మాణాన్ని అడ్డుకోవడం అన్యాయం**
**టిఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్**
**బడుగుల జోలికిస్తే సహించేది లేదు**



మెట్రో న్యూస్,(మే19) సూర్యాపేట ప్రతినిధి:బడుగులు ఇండ్ల నిర్మాణం చేయవద్దా,ఇండ్ల నిర్మాణాన్ని అడ్డుకోవడం అన్యాయమని సూర్యాపేటలో జిల్లా కేంద్రంలోని వజ్ర టౌన్ షిప్ లో బడుగు బలహీన వర్గాలు ఇళ్ల నిర్మాణాన్ని అడ్డుకుంటే సహించేది లేదని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. మంగళవారం సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భూకబ్జాలు, అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024లో సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో నల్లు ఉమా జ్యోతి రెడ్డి, నల్లు చిత్తరంజన్ రెడ్డి పై కేసు నమోదైనప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. జగదీశ్ రెడ్డి ప్రోద్బలంతో అక్రమాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. బడుగు బలహీన వర్గాలు ఎదగకుండా అగ్రకులాలు ఆటంకం కలిగించడం ఆవేదన కలిగిస్తుందని అన్నారు. చట్టబద్ధంగా అన్ని రకాల అనుమతులు తీసుకోని నిర్మాణ పనులు చేపడుతున్న బడుగు బలహీన వర్గాల ప్రజలను కొందరు కావాలనే ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. నిర్మాణ పనులకు ఉపయోగిస్తున్న ఇనుప సామగ్రి, రాడ్లు వంటి యంత్రాలను మున్సిపల్ సిబ్బంది బలవంతంగా తీసుకెళ్లి అక్కడ ఉన్న తమ వారిని పోలీసులు పోలీస్ స్టేషన్లో తీసుకెళ్ళి కూర్చోబెట్టడం ఎంతవరకు న్యాయమని అన్నారు. ఇది అధికార పార్టీ నాయకులు అండదండలతో పోలీసు వారు అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. లక్షల రూపాయల విలువైన సామగ్రిని అన్యాయంగా మున్సిపాలిటీ తీసుకపోవడం అన్యాయమన్నారు. సూర్యాపేట రూరల్ పోలీసులు సివిల్‌కు సంబంధించిన వ్యవహారాల్లో పోలీసులు జోక్యం చేసుకోవద్దని ఇదే విధంగా వ్యవహరిస్తే తదుపరి పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. చట్టపరమైన అంశాల్లో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. పోలీసులు, మున్సిపల్ అధికారులు పూర్తిస్థాయి విచారణ చేయకుండా వ్యవహరిస్తున్నారని విమర్శించిన ఆయన, పేద ప్రజలు కష్టపడి నిర్మించుకుంటున్న ఇళ్లపై పరోక్షంగా దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని, అవసరమైతే అన్ని పత్రాలతో ప్రజల ముందుకు వస్తామని స్పష్టం చేశారు. భూవివాదంలో సంబంధం ఉన్న వారందరిపై సమగ్ర విచారణ జరిపి తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వట్టే జానయ్య యాదవ్ డిమాండ్ చేశారు. వజ్రా టౌన్ షిప్ విషయంలో సర్వే నెంబర్లు, డిటిసిపి అన్ని రకాల అనుమతులు ఉన్నాయని మీడియా సమక్షంలో బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మీరు అక్బర్, పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు, ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షుడు బొల్లె సైదులు, నేలచర్ల మధు ప్రజాపతి, కుంభం వెంకన్న యాదవ్, వల్లాల సైదులు, మధు, చాప్లా, రాగం లింగయ్య, చింత సైదులు, లింగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## వారంలోగా ధాన్యం కొనుగోళ్ల లక్ష్యాన్ని పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**రైస్ మిల్లులు, కొనుగోలు కేంద్రాల్లో కలెక్టర్ సుడిగాలి పర్యటన**



మెట్రో న్యూస్, సూర్యాపేట ప్రతినిధి: జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి, రానున్న వారం రోజుల్లో నిర్దేశిత కొనుగోలు లక్ష్యాన్ని పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన ఆత్మకూరు (ఎస్) మండల కేంద్రంలోని రైస్ మిల్లుతో పాటు, పాతర్లపాడు గ్రామంలోని అరోహి రైస్ మిల్లును సందర్శించి ధాన్యం నిల్వలు, మిల్లింగ్ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. నూతనకల్ మండలంలోని ఎర్రపహాడ్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. మద్దిరాల మండల కేంద్రం మరియు గుమ్మడివల్లి గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. తుంగతుర్తి: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలోని కొనుగోలు కేంద్రంతో పాటు, వెంపటి గ్రామం, రావులపల్లి ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన కేంద్రాలను తనిఖీ చేశారు. తిరుమలగిరి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. నాగారం మండలం ఈటూరి గ్రామంలోని 'సోమేశ్వర రైస్ మిల్లు'ను సందర్శించి అన్‌లోడింగ్ సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా అన్‌లోడింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ధాన్యం దిగుమతి ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా ఉండేందుకు వీలుగా, పెద్ద ఎత్తున అన్‌లోడింగ్ పాయింట్లను గుర్తించినట్లు ఆయన వెల్లడించారు. రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. రానున్న వారం రోజులు అత్యంత కీలకమని కాబట్టి అధికారులు, మిల్లుల యజమానులు సమన్వయంతో పనిచేసి లారీలను వేగంగా అన్‌లోడ్ చేయించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆత్మకూర్ (ఎస్) తహసిల్దార్ హమీసింగ్, నూతనకల్ తహసిల్దార్ శ్రీనివాసరావు, మద్దిరాల తహసీల్దార్ తబిత, వ్యవసాయ శాఖ ఎ ఓ రుహి, తుంగతుర్తి తాసిల్దార్ దయానంద్ ఎంపీడీవో శేషు కుమార్, ఏ డి ఏ రమేష్ బాబు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

## అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఎందరికో ఆదర్శం

**సిపిఎం డివిజన్ కార్యదర్శి**
**శీలం సత్యనారాయణ రెడ్డి,**



సత్తుపల్లి మెట్రోన్యూస్ :సిపిఎం సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రావి వీరవెంకయ్య భవనంలో సిపిఎం సత్తుపల్లి టౌన్ కమిటీ సభ్యులు మోరంపూడి వెంకట్రావు అధ్యక్షతన జరిగింది. సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు, పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో శీలం సత్యనారాయణ రెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు మాట్లాడుతూ... దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టుల్లో ఉద్యమ నిర్మాతల్లో ఒకరు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు స్వతంత్ర సమరయోధుడు కమ్యూనిస్టు గాంధీగా సుందరయ్య జీవితం ఎందరికో ఆదర్శప్రాయం అని ఆయన అన్నారు కుల వ్యవస్థను నిరసిస్తూ అసలు సుందర్ రామిరెడ్డి అనే పేరును రెడ్డి అనే సూచిక ను తొలగించుకున్నాడ కుల వివక్షత అంటరాని తనంపై అనేక పోరాటాల నిర్వహించిన ఘనుడన్నారు, దక్షిణాదిలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించడంలో కీలక భూమిక పోషించారు సుందరయ్య జీవిత చరిత్ర నేటి యువతరానికి సబ్బండ వర్గాలకు ఆదర్శ అన్నారు సుందరయ్య జీవితం ఒక కమ్యూనిస్టులకే కాకుండా అన్ని రంగాల ప్రజలకు ఆదర్శమని అన్నారు సమాజంలోని కుల వ్యవస్థ అంటరానితనం చూసి చలించిపోయారన్నారు అసమానతలు లేని అంతరాలు లేని సమాజం కోసం ఆయన విశేష కృషి చేశారని ఆయన జీవితం అనేక త్యాగాలతో నిర్మితమైందని అన్నారు ఎ ప్రపంచీకరణలో నలిగిపోతున్న స్థానిక జీవన విధానాలకు మతోన్మాదంలో మగ్గిపోతున్న సామాజిక చైతన్యానికి సుందరయ్య దారి చూపాడని అన్నారు ఓ ప్రత్యామ్నాయ విప్లవ శాస్త్రంగా స్ఫూర్తినిస్తాడన్నారు సత్యం కోసం జీవితాన్ని ధారపోసిన విశ్వ మానవ పతాకం అవుతాడని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కోలిక పోగు సర్వేశ్వరరావు, చావా రమేష్, ఓలేటి శ్రీహరి, రాము, రత్న కుమారి పుష్పవతి, భాస్కర్, వెంకటేశ్వరావు లక్ష్మణ్ ప్రసాద్ రఫీ, వలి, సైదా ఖాదర్ మీరాజ్, భాష, బాబు, జిలాని, బడే మరియు తదితర కార్యవర్గ నాయకులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించాలి

**హౌసింగ్ సొసైటీ కి 23 ఎకరాల స్థలాన్ని అప్పగించాలి**
**జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న జర్నలిస్టులకు తీరని అన్యాయం**
**రాష్ట్ర క్యాబినెట్ లో ఇళ్లస్థలాలపై వెంటనే ఆమోదం తెలపాలి**
**టి యు డబ్ల్యూ జే టిజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ**
**ఖమ్మంలో జర్నలిస్టుల నిరసన ప్రదర్శన**




ఖమ్మం మెట్రో ఈవెనింగ్ మే 19:జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణి జర్నలిస్టు వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా ఉన్నాయని, గత ప్రభుత్వం క్యాబినెట్ లో 23.2 ఎకరాల భూమిని ఖమ్మం జర్నలిస్టులకు కేటాయిస్తూ జీవో జారీ చేశారని , కానీ వాటిని అమలు చేయడంలో నేటి పాలక పక్షాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ నుంచి మయూరి సెంటర్ మీదుగా అమరవీరుల స్తూపం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అమరవీరుల స్థూపం వద్ద జర్నలిస్టులు నివాళులు అర్పించిన అనంతరం జరిగిన సభలో టి యు డబ్ల్యూ జె (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... జర్నలిస్టుల సమస్యలు పరిశీలిస్తామని అనేక వాగ్దానాలు చేసిన నేటి పాలకులు అధికారంలోకి వచ్చాక జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో ద్వంద వైఖరి అవలంబించడం బాధాకరం అన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడా జర్నలిస్టులకు కేటాయించిన 23.2 ఎకరాల భూమిని హౌసింగ్ సొసైటీ ద్వారా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో కాలయాపన చేయడం మంచిది కాదన్నారు. ఈనెల 21న జరిగే క్యాబినెట్ సమావేశంలో సరైన నిర్ణయం తీసుకొని జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు వచ్చే విధంగా ఆమోదం తెలపాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనేక చీకటి జీవోలు జారీ చేస్తూ కోత విధించే విధంగా వ్యవహరించడం సరైంది కాదు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు రామిశెట్టి విజేత, జిల్లా ఉపాధ్యక్షులు మంజుల ఉపేందర్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కి గోపి, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా వీడియో గ్రాఫర్స్ అధ్యక్షులు నాగరాజు,ఎలక్ట్రానిక్ మీడియా నగర కార్యదర్శి కె .అశోక్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు పానకాలరావు, ముత్యాల కోటేశ్వరరావు, రేపాక యాదగిరి, పులి శ్రీను ,మూల జీవన్ రెడ్డి, నాయకులు మురళి, నరేష్, నల్లమోతు శ్రీను, ఉల్లోజు రమేష్, జక్కుల వెంకటరమణ, హుస్సేన్, ఈసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, శ్రీధర్, ఎన్ రమేష్, సాయి, రామకృష్ణ, తోట గణేష్, పెంటి వెంకటేశ్వర్లు, ఉత్కంఠం శ్రీనివాస్, మహిళ జర్నలిస్ట్ రోజా, రవీందర్ ,నాయుడు, వేణుగోపాల్, శేఖర్, మధు, సుధాకర్, బాబు, లింగయ్య, సతీష్ ,మహేష్, నరసింహారావు, నాగేశ్వరరావు, గుండు శ్రీను, వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి లో రెవిన్యూ, హౌసింగ్ మరియు ఫారెస్ట్ శాఖల సదస్సు & రివ్యూ మీటింగ్ ..

**ముఖ్య అతిదులుగా తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్**



సత్తుపల్లి మెట్రో న్యూస్:21-05-26- గురువారం నాడు సత్తుపల్లి పట్టణం - సిద్దారం రోడ్ - ఎం ఆర్ గార్డెన్స్ ఫంక్షన్ హల్ లో సమయం ఉదయం 9:00 గంటల నుండి. సత్తుపల్లి మండలం, వేంసూరు మండలం మరియు కల్లూరు మండలం ప్రజలకు మాత్రమే ఈ సదస్సు కార్యక్రమం... 1) రెవిన్యూ, హౌసింగ్ మరియు ఫారెస్ట్ శాఖల సదస్సు & రివ్యూ మీటింగ్ .2) ముఖ్య అతిదులుగా పాల్గొననున్న తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొననున్నారు . 3) ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా కలెక్టర్ గారు, రెవిన్యూ, హౌసింగ్, ఫారెస్ట్ శాఖల రాష్ట్ర, ఖమ్మం జిల్లా, సత్తుపల్లి నియోజకవర్గం ఉన్నత ప్రభుత్వ అధికారులు పాల్గొననున్నారు. 4) సత్తుపల్లి నియోజకవర్గం స్థాయి సదస్సు కార్యక్రమం లో ప్రజలు సమస్యలు తెలుసుకొని తక్షణమే పరిష్కరించే కార్యక్రమం... కావున సత్తుపల్లి నియోజకవర్గం లోని సత్తుపల్లి మండలం, పెనుబల్లి మండలం మరియు వేంసూరు మండలం గ్రామ ప్రజలు, మున్సిపల్ చైర్మన్ లు, ఏఎంసి చైర్మన్ లు, డైరెక్టర్ లు,సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు,కౌన్సిలర్స్, ఎస్ టి,ఎస్సి , బిసి , సెల్ నాయకులు,సత్తుపల్లి నియోజకవర్గం సత్తుపల్లి, వేంసూరు మరియు పెనుబల్లి మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొనగలరు....

మెట్రో ఈవినింగ్స్
METRO EVENINGS
మహబూబ్‌నగర్-మెదక్
నాగర్‌కర్నూల్ గద్వాల వనపర్తి నారాయణపేట సిద్దిపేట సంగారెడ్డి
epaper.metroevenings.com
తేది : బుధవారం, మే 20 2026


## ఐ సి టి సి పరీక్షలకు వచ్చిన ప్రతి గర్భవతికి హెచ్ఐవి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించండి

### జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. రవికుమార్



నాగర్ కర్నూల్ (మెట్రో న్యూస్:మే19) జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమం అమలుపై జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కే. రవికుమార్ అధ్యక్షతన తేదీ మంగళవారం నాడు జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ ,వనపర్తి, గద్వాల జిల్లాలకు చెందిన ఐసీటీసీ కౌన్సిలర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లాలో హెచ్ఐవీ/ఎయిడ్స్ నియంత్రణ, అవగాహన కార్యక్రమాల అమలు తీరును డీఎంహెచ్ఓ సమీక్షించారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ డాక్టర్ కె. రవికుమార్ మాట్లాడుతూ, ఐసీటీసీ కేంద్రాలకు వచ్చే ప్రతి వ్యక్తికి గోప్యతతో కూడిన కౌన్సెలింగ్, పరీక్షలు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా ప్రతి గర్భవతికి హెచ్ఐవి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలి. హెచ్ఐవీ పాజిటివ్ కేసులను గుర్తించిన వెంటనే మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఏ ఆర్ టి కేంద్రానికి పంపించి సి డి 4 కౌంట్ చేయించి, వెంటనే యాంటీ రిట్రో వైరల్ చికిత్స అందించాలని ఆదేశించారు. ల్యాబ్ టెక్నీషియన్లు నాణ్యమైన పరీక్షలు నిర్వహించాలని, నివేదికలను సకాలంలో అందించాలని సూచించారు. స్వచ్ఛంద సంస్థలు హైరిస్క్ గ్రూపుల్లో అవగాహన కార్యక్రమాలు మరింత విస్తృతం చేయాలని, యువతలో ఎయిడ్స్‌పై అపోహలు తొలగించేలా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. లక్ష్యాల మేరకు పనితీరు ఉండాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమీక్ష సమావేశంలో దిశా కార్యక్రమ మేనేజర్ రమేష్, డిడిఎం సాయికుమార్, రవీందర్ రెడ్డి వివిధ ఐసీటీసీ కేంద్రాల కౌన్సిలర్లు, ల్యాబ్ టెక్నీషియన్స్, ఎం ఆర్ డి ఎస్ & లింక్ వర్కర్స్ స్కీం స్వచ్ఛంద సంస్థ సభ్యులు, మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సాతాపూర్‌లో ఉపాధి హామీ పనుల తనిఖీ.

**కూలీల సమస్యలపై కలెక్టర్ ఆరా.**
**సాగునీటి అభివృద్ధికి ఫీడర్ ఛానల్ పనులు కీలకమన్న కలెక్టర్.**
**హేమంత్ కేశవ్ పాటిల్ఉజల్ జీవన్ మిషన్ పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు.**



నాగర్ కర్నూల్ బ్యూరో:------( మెట్రో న్యూస్:మే 19 ) నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పెద్దకొత్తపల్లి మండలం సాతాపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ ఫీడర్ ఛానల్ పనులను జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మంగళవారం ఉదయం పరిశీలించారు.నాపగుంపు నుంచి పెద్దకుంట వరకు కొనసాగుతున్న పనుల పురోగతి, నాణ్యత, కూలీల హాజరు వివరాలను స్వయంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పనిస్థలంలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలతో కలెక్టర్ ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.కూలీలకు వేతనాలు సమయానికి అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.కొంతమంది కూలీలకు ఐసీఐసీఐ బ్యాంక్,గద్వాల బ్యాంకుల నుంచి చెల్లింపులు రావడం లేదని కూలీలు ఫిర్యాదు చేయగా,వెంటనే సంబంధిత బ్యాంక్ మేనేజర్‌ను పిలిపించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇల్లు లేని అర్హులైన వారికి గృహాలు మంజూరు చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని గ్రామీణ పేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై కూడా కలెక్టర్ ఆరా తీశారు.ఫీడర్ ఛానల్ పనులు పూర్తయితే గ్రామంలోని సుమారు 50 మంది రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడుతుందని,చెరువులు, కుంటలు,కాలువల అభివృద్ధితో భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉందన్నారు.ఉపాధి హామీ పనులు కేవలం ఉపాధికే కాకుండా గ్రామాభివృద్ధికి దోహదపడేలా ఉండాలని సూచించారు. పనిస్థలాల్లో తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స వంటి మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలని, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని కూలీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు.మహిళా కూలీల సమస్యలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే హాజరు వివరాలు,మస్టర్ రోల్స్‌ను పరిశీలించిన కలెక్టర్ పనులు పారదర్శకంగా నిర్వహించాలని, ప్రభుత్వ నిధులు ప్రజల అభివృద్ధికే వినియోగించబడాలని పేర్కొన్నారు.జల్ జీవన్ మిషన్ పరిధిలో చేపట్టనున్న ఓహెచ్ఎస్‌బీఆర్ పనులపై కూడా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.గ్రామ ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించడంలో జల్ జీవన్ మిషన్ పనులు కీలకమని పేర్కొంటూ, పనులను నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పీడీ డీఆర్‌డీఏ చిన్న ఓబులేసు,మిషన్ భగీరథ ఈఈ సుధాకర్ సింగ్,పెద్దకొత్తపల్లి తహశీల్దార్ శ్రీనివాస్,సంబంధిత శాఖల అధికారులు,ఉపాధి హామీ సిబ్బంది,గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌తో మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుల సమావేశం.

**అక్రిడేషన్ కార్డుల పంపిణీపై చర్చ త్వరలో మిగతా వారికి అందజేత.**



గద్వాల మే 19 మెట్రో న్యూస్జోగులాంబ గద్వాల జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ మంగళవారం సమావేశం నిర్వహించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా సమాచార ప్రజా సంబంధాల అధికారి అరీఫుద్దీన్ కమిటీ సభ్యులను జిల్లా కలెక్టర్‌కు పరిచయం చేశారు.అనంతరం మీడియా ప్రతినిధులతో పలు అంశాలపై కలెక్టర్ ఆత్మీయంగా చర్చించారు.ఈ సందర్భంగా 2026-28 సంవత్సరాలకు సంబంధించిన మీడియా అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు.ఇప్పటికే సిద్ధమైన అక్రిడేషన్ కార్డులను కొంతమంది కమిటీ సభ్యులకు జిల్లా కలెక్టర్ స్వయంగా అందజేశారు.మిగిలిన అర్హులైన జర్నలిస్టులకు కూడా త్వరలోనే అక్రిడేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.జిల్లాలో మీడియా ప్రతినిధులు ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు.జర్నలిస్టులు బాధ్యతాయుతంగా వార్తలను అందించి ప్రజలకు నిజమైన సమాచారాన్ని చేరవేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కాశపోగు జాన్, వెంకటేష్,రవీంద్ర రెడ్డి,బీమా రాయుడు,ఇస్మాయిల్,శ్రీను,నల్లన్న,సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు రంగారెడ్డి సాగునీటి ప్రాజెక్టులపై నిర్మాణం పై ఎమ్మెల్యే జిఎంఆర్ ఒత్తిడి..సీఎం సమీక్ష

**భూసేకరణ వేగవంతం చేయాలని**

**అధికారులకు స్పష్టమైన ఆదేశాలు**

మెట్రో న్యూస్ బ్యూరో మహబూబ్నగర్భూత్పూర్ మండలం కరివేన రిజర్వాయర్ తో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్ఆర్డీ లో కీలక సమీక్షా సమావేశం నిర్వహణ దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కృషి ఫలించింది. ఈ సమావేశంలో జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధులు, సహచర శాసనసభ్యులుపాల్గొన్నారు.సమావేశంలో ప్రధానంగా పాలమూరుఉరంగారెడ్డి ఎత్తిపోతల పథకం సహా జిల్లాలో కొనసాగుతున్న పలు సాగునీటి ప్రాజెక్టుల ప్రగతిపై సమగ్ర చర్చ జరిగింది. ప్రాజెక్టుల అమలులో ఉన్న అడ్డంకులు, భూసేకరణ పరిస్థితి, పెండింగ్ పనులు, నిధుల విడుదల తదితర అంశాలపై అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

**కరివేన భూసేకరణ పూర్తి చేయాలని సీఎం ఆదేశాలు**



పాలమూరుఉరంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించిన కరివేన రిజర్వాయర్ భూసేకరణ

ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. భూసేకరణలో ఎలాంటి జాప్యం లేకుండా అవసరమైన నిధులను వెంటనే విడుదల చేస్తామని సీఎం హామీ ఇచ్చారు.అలాగే ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల చెల్లింపుల విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని, పనులు నిలిచిపోకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ నిర్ణయాలు ప్రాజెక్టుల వేగవంతమైన అమలుకుదోహదపడతాయని ప్రజాప్రతినిధులు అభిప్రాయపడ్డారు.

**దేవరకద్ర రైతులకు శాశ్వత సాగునీటి లక్ష్యం**

ఉమ్మడి పాలమూరు జిల్లాలోనీ దేవరకద్ర నియోజకవర్గం సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని సమావేశంలో పేర్కొన్నారు. ముఖ్యంగా వర్షాధార వ్యవసాయంపై ఆధారపడిన రైతులకు సాగునీటి అందుబాటు కల్పించేందుకు ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడంపై దృష్టి సారించినట్లు వెల్లడించారు.ప్రాజెక్టుల పురోగతిని ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోందని, రైతుల ఆశలు నెరవేర్చే దిశగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి సూచించినట్లు సమాచారం

## ఉద్యమకారులను గుర్తించడం అభినందనీయం



మెట్రో న్యూస్ హత్నూర మల్లీ దశ తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు తెగించి పోరాడిన అసలైన ఉద్యమకారులను గుర్తించి ఒక కమిటీ వేయడం అభినందనీయమని తెలంగాణ ఉద్యమకారుల సంఘం హత్నూర మండల ఉపాధ్యక్షులు బట్టు మారుతి రాజు ఒక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు ప్రాణాలు పణంగా పెట్టి తెలంగాణ తెచ్చానని గొప్పలు చెప్పుకున్నాడే తప్ప ఉద్యమకారులకు చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. ఏనాడు ఉద్యమకారుల సంక్షేమని పట్టించుకున్న పాపాన పోలేదని మొండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మల్లీ దశ తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు ప్రాణంగా పెట్టి పోరాడిన అసలైనద్యమకాలను గుర్తించి ఒక కమిటీ వేయడం అభినందనీయమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉద్యమకారుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు రుణపడి ఉంటామని అన్నారు.

## ఈతకు వెళ్లి మృతి చెందిన బాలుల కుటుంబాలను పరామర్శించిన నాయకులు

మెట్రో న్యూస్ రాయికోడ్:మండల పరిధిలోని రామోజీపల్లిలో ఆదివారం జరిగిన విషాద ఘటనకు చలించిన రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,ఆయన ఆదేశాలతో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య,డిసియంఎస్ మాజీ సిద్దన్న పాటిల్,వీరభద్రేశ్వరస్వామి ఆలయ చైర్మన్ ప్రభాకర్ రావు కుల్కర్ణి,మాజీ జడ్పీటీసీ సుభాష్ పాటిల్,మాజీ ఏయంసి చైర్మన్ కేదార్ నాథ్ పాటిల్, మాజీ ఎంపిటిసి మహంకాళి,భస్వరాజు పాటిల్,బసు లింగప్పలు మంగళవారం మృతి చెందిన బాలుర కుటుంబాలను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈసందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య మాట్లాడుతూ ఈ ఘటన చాలా దురదృష్టకరమని,ఈ ఘటన వారి కుటుంబాలకు తీరని లోటని, వారి కుటుంబాలకు నా ప్రగఢ సానుభూతితెలుపుతున్నాను.ప్రభుత్వం మృతిచెందిన బాలుర కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని,వారికి అన్ని విధాలా ఆదుకుంటామని తెలిపారు.

# ఉస్మాన్ నగర్ లో కేజీబీవీ పాఠశాల అదనపు గదుల నిర్మాణం ప్రారంభోత్సవం



(మెట్రో న్యూస్) రామచంద్రాపురం:తెల్లాపూర్ డివిజన్ ఉస్మాన్ నగర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ పాఠశాలలో రూ.60.98 లక్షల వ్యయంతో నిర్మించనున్న అదనపు గదుల నిర్మాణం ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక,గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాట్లాడుతూ నియోజకవర్గంలో విద్యా వ్యవస్థ బలోపేతానికి, ముఖ్యంగా పేద విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందించడంలో కేజీబీవీల పాత్రను కొనియాడారు.స్థానిక విద్యా సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.ఈ కార్యక్రమంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి,ఎమ్మెల్సీ అంజిరెడ్డి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్,సంగారెడ్డి డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు, నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని త్వరగా తరలించండి



**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ కు వినతి పత్రం అందజేసిన సర్పంచుల ఫోరం అధ్యక్షులు యాబన్నగారి రవితేజ రెడ్డి**

మెట్రో న్యూస్ కొల్చారం: మండలం పైతర గ్రామంలో వరి ధాన్యం కుప్పలు ఎక్కడికక్కడే పేరుకుపోయినవి లారీలు రాక తూకం వేయక రైతులు ఆందోళన చెందుతున్నారని రాబోవు రోజుల్లో కార్తీ వర్షాలు మొదలయ్యే అవకాశం ఉన్నందున ఇంకా 50 లారీలు ఇంచుమించు 30000 వేల బస్తాలకు సరిపడా ధాన్యం ఇంకా కల్లాల వద్ద ఉన్నాయి. ప్రస్తుతం 2230 బస్తాల ధాన్యం సంచుల్లో నింపి ఉన్న లారీలు రాక కల్లాల వద్ద ఉన్నాయి. రైతులు ఆందోళన చెందకుండా త్వరగా లారీలను పంపించి సమస్యను పరిష్కరించాలని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు యాబన్నగారి రవితేజ రెడ్డి ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ నాగేష్ కి వినతి పత్రం అందజేశారు ఈ విషయమై అదనపు కలెక్టర్ నగేష్ సానుకూలంగా స్పందించారని వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మురళి గౌడ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఆదర్శ ఐక్యరాజ్యసమితి (ఎం యు ఎన్) పోటీల్లో జగిత్యాల జిల్లా విద్యార్థుల ప్రతిభ



సారంగపూర్, మే 19 ( మెట్రో న్యూస్) : హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ టి జి ఐ ఆర్ డి లో పాఠశాల విద్యాశాఖ, తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో గత ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి మోడల్ యునైటెడ్ నేషన్స్ (ఆదర్శ ఐక్యరాజ్య సమితి) నమూనా సమావేశంలో జగిత్యాల జిల్లాకు చెందిన విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. గతంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికైన 11 మంది ప్రతిభావంతులైన విద్యార్థులు జగిత్యాల జిల్లా తరపున ఈ ప్రతిష్టాత్మక రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నారు. మొత్తం 24 జిల్లాల నుండి వచ్చిన విద్యార్థులతో పోటీ పడుతూ, జగిత్యాల విద్యార్థులు వివిధ అంతర్జాతీయ అంశాలపై, వివిధ దేశాల ప్రతినిధులుగా మారి అనర్గళంగా ప్రసంగించి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పి ఎం శ్రీ లిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొనాపూర్, విద్యార్థిని చా. ప్రసన్న రాష్ట్ర స్థాయిలో ఇంటర్నేషనల్ ప్రెస్ విభాగంలో బహుమతి సాధించింది. రాష్ట్ర స్థాయిలో వీరికి గైడ్ టీచర్స్ గా జోగ రవి, దాసరి రామస్వామి జగ్గమ్మ వ్యవహరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారులు, తెలంగాణ సాంఘిక శాస్త్ర ఫోరం ప్రతినిధులు మాట్లాడుతూ, అంతర్జాతీయ వేదికలపై మాట్లాడేలా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. విద్యార్థులను గైడ్ చేసిన ఉపాధ్యాయులకు, ప్రతిభ చాటిన విద్యార్థులకు జిల్లా విద్యాశాఖాధికారి (డి ఈ ఓ) రాము, సాంఘిక శాస్త్ర ఫోరం బాధ్యులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# ఇటుక బట్టీ కార్మికులకు విముక్తి



**- స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాలతో కదిలిన అధికార యంత్రాంగం.**

**- కార్మికుల దీనస్థితిని చూసి చలించిన జిల్లా న్యాయమూర్తి**

ఆర్మూర్, మే19 ( మెట్రో న్యూస్ ) ;లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు ఆర్మూర్,ఆలూరు మండలాలలోని దేగం,మగ్గిడి గ్రామాలలోని ఇటుక బట్టీలలో పనిచేసే కార్మికులను బంధించి బలవంతంగా పనులు చేయిస్తున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి భరత లక్ష్మి, ఆర్మూర్ సీనియర్ న్యాయమూర్తి పి.శ్రీదేవి, లేబర్, రెవిన్యూ, పోలీస్ యంత్రాంగం ఆకస్మిక తనిఖీలు చేసి ఇటుక బట్టి కార్మికులకు విముక్తి కల్పించారు.గ్రామాలలో పనిచేస్తున్న ఇటుక బట్టి కార్మికుల దినస్థితిని చూసి జిల్లా న్యాయమూర్తి చలించి కన్నీరు పెట్టుకున్నారు. కార్మికులను ఒక్కొక్కరిగా పిలిచించి వారి సాధక బాధకాలను అడిగి తెలుసుకున్నారు. రోజువారీగా పనిచేయని కార్మికులను రూమ్ లో బంధించి మహిళలను చితక భాదారని న్యాయమూర్తి దృష్టికి కార్మికులు తీసుకోవచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి భరత లక్ష్మి మాట్లాడుతూ... తెల్లవారుజామున ఉదయం 3 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు కార్మికులకు పనిచేయిస్తూ ఇబ్బంది గురి చేస్తున్నట్లు ఫిర్యాదులో ఉందని చెప్పారు. ఇటుక బట్టే కార్మికులకు కనీస వసతులు కల్పించకపోవడం, కనీస వేతనాలు చెల్లించకపోవడం, కార్మికులను శారీరకంగా ఇబ్బందులకు గురి చేయడం, లేబర్ చట్టాలను పాటించకపోవడం కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. ఇటుక బట్టి క్యాంపు నుండి పారిపోయిన వ్యక్తి హైద్రాబాద్ లీగల్సర్వీస్ అథారిటీలో సంప్రదించారన్నారు. లేబర్ రికార్డ్స్ మైంటైన్ చేయకపోవడం, కనీస వసతులు కల్పించకపోవడం పని చేయించడం స్పష్టంగా కనబడిందని చెప్పారు.1000 మందికి పైగా ఇటుక బట్టి కార్మికులను రిస్క్యూ చేసి షెల్టర్ కల్పించి రెవెన్యూ డిపార్ట్మెంట్ తో మాట్లాడి , సదుపాయలతో పాటు వారికి రావాల్సిన నష్టపరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇటుకబట్టి కార్మికులను వారి సొంత గ్రామాలకు తరలించేందుకు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. లేబర్ చట్టాలకు విరుద్ధంగా నడుపుతున్న ఇటుక బట్టి యజమానులపై చట్టరిత్య చర్యలు తీసుకొని సీజ్ చేయవలసిందిగా ఎమ్మార్వో, సంబంధిత అధికారులకు ఆదేశించారు.

## విలువలతో కూడిన ఇంజనీరింగ్ ఉన్నత విద్యా బోధన అందిస్తాం

**-కంచి యూనివర్సిటీ వీసీ ఆచార్య గొల్లపల్లి శ్రీనివాస్**




నిజామాబాద్, మే 19( మెట్రోన్యూస్ ) విద్యార్థులకు ఉన్నత విద్యా ప్రమాణాలతో కూడిన బోధనను అందిస్తామని కంచి యూనివర్సిటీ వీసీ ఆచార్య గొల్లపల్లి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నగరంలోని వెక్టార్ జూనియర్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లను ఆయన ప్రారంభించారు. వీసీ మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలో జగద్గురు ఆదిశంకరాచార్యులు స్థాపించిన కంచి పీఠం ఆధ్వర్యంలోని చంద్ర శేఖరేంద్ర సరస్వతి విశ్వ మహావిద్యాలయంలో 2026-27లో ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు వివిధ ఇంజనీరింగ్, ఆయుర్వేదం, మేనేజ్మెంట్ కోర్సుల్లో యూజీ, పీజీలకు ప్రవేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తమ యూనివర్సిటీలో ప్రవేశాలకు ఎలాంటి ఎంట్రెన్స్ పరీక్షలు లేవని, ఇంటర్ విద్యార్థులు సాధించిన ఉత్తమ మార్కుల ఆధారంగా ఎంపికలు ఉంటాయన్నారు. ఆయా జిల్లాల వారీగా యూనివర్సిటీనే స్పాట్ అడ్మిషన్లు చేపడుతుందన్నారు. బాలబాలికలకు వేర్వేరుగా హాస్టల్ సౌకర్యంతో పాటు మెరిట్ విద్యార్థులకు ఉపకార వేతనాలు ఉంటాయన్నారు. డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ .-కంచియూనివర్సిటీక్ .ఇన్ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకుని ప్రవేశాలు పొందవచ్చన్నారు. వివరాలకు 9629032323, 9629001144 ఫోన్ నంబర్లను సంప్రదించాలని యూనివర్సిటీ అడ్మిషన్స్ డీన్ వెంకటరమణ అన్నారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తికి సన్మానం



జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 19 (మెట్రో న్యూస్) : మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ని జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంగం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మున్నూరు కాపు సంగం అధ్యక్షులు చెదలు సత్యనారాయణ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు శ్రీరామ్ చక్రవర్తికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, మున్నూరు కాపు సమాజ అభ్యున్నతికి ఆయన కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జె.ఎన్. వెంకట్, జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ వాణి శ్రీనివాస్, బాదినేని రాజేందర్, ఓంకార్, నవీన్, మున్సిపల్ వైస్ చైర్మన్, మెట్ పల్లి మాజీ కౌన్సిలర్ అనిల్, గురజాల రాజారెడ్డి, మాజీ ఎంపీపీ కోల రాజేందర్, ఆకుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శేఖర్ తదితర మున్నూరు కాపు నాయకులు పాల్గొన్నారు.

## ఈ నెల 28 న విశ్వకర్మ ప్రతిభ పురస్కారాల ప్రధానం

నిజామాబాద్, మే 19( మెట్రోన్యూస్ )ఈ నెల 28 వ తేదీన జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్లో జిల్లా విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ విశ్వస్ఫూర్తి ప్రతిభా పురస్కారాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు వెల్లడించారు.ఆర్మూర్ డివిజన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు ఆర్మూర్ డివిజన్ పరిధిలోగల అన్ని గ్రామాల విశ్వబ్రాహ్మణ విద్యార్థిని విద్యార్థులకు ఈ నెల 24 వ తేదీ ఆదివారం అర్మూర్ విశ్వబ్రాహ్మణ సంఘం భవనం లో అభినందన సత్కార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు వాట్సాప్ ద్వారా మార్కుల మెమో ఆధార్ కార్డు వివరాలను మే 22 వ తేదీ లోపు పంపించాలన్నారు. మిగతా వివరాలకై 9490006312, 94400 38459 ఫోన్ నెంబర్లలో సంప్రదించగలరన్నారు. అలాగే నిజామాబాద్, బోధన్ పదవ తరగతి విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు ఈ నెల 28 తేదీన నిజామాబాద్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలు, బోధన్ డివిజన్లోని అన్ని మండలాలకు చెందిన విశ్వబ్రాహ్మణ విద్యార్థిని విద్యార్థులకు విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం నిజామాబాద్ డివిజన్,బోధన్ డివిజన్ శాఖల ఆధ్వర్యంలో న్యూ అంబేద్కర్ భవన్ నిజామాబాద్ లో అభినందన సత్కారకార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు ఈ నెల 26 తేదీ లోపు వాట్సాప్ ద్వారా మార్కుల మెమో, ఆధార్ కార్డు పంపించాలని కోరారు. మిగతా వివరాలకై నిజామాబాద్ డివిజన్ 9490019971, 9247810892బోధన్ డివిజన్. 9502921864, 9676121378.ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పాసైన విశ్వబ్రాహ్మణ విద్యార్థిని విద్యార్థులకు కూడ 28 వ తేదీ రోజు జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో న్యూ అంబేద్కర్ భవన్ నిజామాబాద్ లో అభినందన సత్కార కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఇంటర్ విద్యార్థులు ఈ నెల 26 తేదీ లోపువాట్సాప్ ద్వారా మీ మార్కుల మెమో ఆధార్ కార్డు పంపించాల్సిన వాట్సాప్ నంబర్లను 7981676910, 9440745677 తెలిపారు.కార్యక్రమ సమయం ఉదయం 10:30 నుండిప్రారంభమవుతుందని,వచ్చిన వారికీ భోజన సౌకర్యం ఏర్పాటుచేశామన్నారు . ఎంపికలపై తుది నిర్ణయం నిర్వాహకులకే చెందుతుందన్నారు.షరతులు నిబంధనలు వర్తిస్తాయని,జిల్లాలోని రాష్ట్ర జిల్లా డివిజన్ మండల పట్టణ నగర గ్రామాల తర్పల విశ్వబ్రాహ్మణ సంఘాల వృత్తి సంఘాల యువజన సంఘాల నాయకులు అందరూ కూడా తమ తమ గ్రూపులలో ఈ మెసేజ్ ని ఫార్వర్డ్ చేసి విద్యార్థులందరూ డివిజన్ల వారీగా సన్మానం పొందేలా చూస్తారని ఆకాంక్షించారు.

# కొనుగోలు చేసిన వరి ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలి

**మిల్లులకు ధాన్యంతో వచ్చిన లారీలను త్వరగా అన్లోడ్ చేసి పంపించాలి**

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**



జగిత్యాల జిల్లా/పెగడపల్లి, మే 19 (మెట్రో న్యూస్) : కొనుగోలు చేసిన వరి ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలనీ, మిల్లులకు ధాన్యంతో వచ్చిన లారీలను త్వరగా అన్లోడ్ చేసి పంపించాలి అని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలనే ఉదేశ్యంతో పెగడపెల్లి మండలం నంచర్ల, దేవి కొండ, రాం నగర్ గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎండపెల్లి మండల కేంద్రంలోని వాయుపుత్ర రైస్ మిల్, గుల్ల కోట గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్. మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకొని పాడీని ప్రొటెక్ట్ చేయాలని అన్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు, నిల్వలు మరియు మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లులలో ధాన్యం నిల్వలు, మిల్లింగ్ ప్రక్రియ, లోడింగ్, అన్‌లోడింగ్ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ పరిశీలించి సంబంధిత అధికారులను, మిల్లర్లను వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిల్లుల వద్ద ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు. అలాగే రైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, డి సి ఎస్ ఓ జితేందర్ రెడ్డి, తహసీల్దార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేకు ప్రజలు సహకరించాలి

చిగురుమామిడి: (మెట్రోన్యూస్)తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జనగణన సర్వేకు మండల ప్రజలందరు సహకరించాలని ఎంపీడీవో విజయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలో జరుగుతున్న కుటుంబ సర్వేకు సంబంధించిన స్టిక్కర్స్‌ను ఇంటింటికి అతికించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ.. సర్వేకు వచ్చిన అధికారులకు ఖచ్చితమైన కుటుంబ సమాచారం పూర్తిగా ఇచ్చి, వారికి సహకరించాలన్నారు. ప్రభుత్వ అధికారులు ఇండ్లకు వచ్చి సర్వే వివరాలు తెలుసుకుంటున్న క్రమంలో వారితో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని ప్రజలను కోరారు.



హైదరాబాద్,
బుధవారం
మే 20, 2026
మెట్రో
గ్రేటర్ హైదరాబాద్
జిల్లాలు
హైదరాబాద్
రంగారెడ్డి
మేడ్చల్


# ధాన్యం కేంద్రాల ఆకస్మిక పరిశీలన: జిల్లా కలెక్టర్ మను చౌదరి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (మెట్రో న్యూస్ ):** మంగళ వారం ఘట్కేసర్ మండలంలోని మాదారం ఏదిలాబాద్ గ్రామాలలో ధాన్యం సేకరణ కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎన్ని లారీలు ధాన్యం సేకరణ కొనుగోలు కేంద్రానికి పంపించారని, ఇంకా ఎంత ధాన్యం ఉందని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యంలోని తేమ శాతాన్ని అదేవిధంగా శుభ్రతను పరిశీలించారు. రైతులకు ఎదురవుతున్న సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. రైతులు టార్పలిన్ సుత్తిలి బ్యాగులు అవసరమైన అంత లేవని అదేవిధంగా ట్రాన్స్పోర్ట్‌లో ఆలస్యం జరుగుతుందని కలెక్టర్ కు విన్నవించుకున్నారు. కలెక్టర్ స్పందిస్తూ రైతులకు అవసరమైన టార్పాలిన్ సుత్తిలి బ్యాగులు వెంటనే తెప్పించి రైతులకు అందించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని 15 కేంద్రాలకు గాను 15 ప్యాడి క్లీనర్ మిషన్లను అందించాలని అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లై అధికారులకు సూచించారు. ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు కేంద్రాలకు పంపించాలని అందుకు అవసరమైన లారీల ట్రాన్స్పోర్ట్ లో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పరిశీలనలో సివిల్ సప్లై డిఎం సుగుణ బాయ్ డీసీఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అగ్రికల్చర్ అధికారి చంద్రకళ, తహసీల్దార్ చంద్రశేఖర్, సంబంధిత అధికారులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అలంపల్లి సురేష్‌కు ఘన సన్మానం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/మల్కాజిగిరి (మెట్రో న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మామ సూదిని పద్మా రెడ్డి, తెలంగాణ గ్రామపంచాయతీ ట్రైబ్యునల్ చైర్మన్ సూదిని రాం రెడ్డి మల్కాజిగిరి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా ఆలంపల్లి సురేష్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం మల్కాజ్‌గిరిలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో లో నిర్వహించారు. సంఘ సభ్యులు, ప్రముఖులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదిని రామ్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్య సమాజ అభివృద్ధికి అలంపల్లి సురేష్ మరింత కృషి చేసి సంఘాన్ని ముందుకు తీసుకెళ్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే సూదిని పద్మారెడ్డి మాట్లాడుతూ సమాజ సేవలో యువ నాయకత్వం ఎంతో అవసరమని, మల్కాజిగిరి ఆర్యవైశ్య సంఘం మరింత బలోపేతంకావాలని ఆకాంక్షించారు. అనం తరం అలంపల్లి సురేష్‌ని శాలువాతోసత్కరించిఅభినందనలు తెలిపారు.

## నూతన ఎల్‌బినగర్ జోనల్ కమిషనర్‌కి శుభాకాంక్షలు తెలిపిన మొద్దు లచ్చి రెడ్డి




**మెట్రో న్యూస్ ఎల్ బి నగర్ :** ఎల్బీనగర్ నూతన జోనల్ కమిషనర్ వికాస్ మహాతో ఐ ఏ ఎస్ ని వారి కార్యాలయంలో బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా జోనల్ కమిషనర్‌కి అభినందనలు తెలియజేస్తూ, జోన్ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలని ,బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ సహా పరిసర ప్రాంతాల్లో ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, రోడ్లు, వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు.

## ప్రభాకర్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన కుమార్ యాదవ్



**మెట్రో న్యూస్, కేపీహెచ్‌బీ కాలనీ :** భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ప్రభాకర్ యాదవ్ ను పార్టీ యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కుమార్ యాదవ్ మాట్లాడుతూ, పార్టీని నమ్ముకొని కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి సముచిత న్యాయం, సరైన గౌరవం భారతీయ జనతా పార్టీలోనే లభిస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ, యువ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ఎన్‌డీపీ నాలా పనుల జాప్యంపై ఆందోళన వ్యక్తం చేసిన మాజీ మంత్రి



**మెట్రో న్యూస్, సరూర్ నగర్:** మహేశ్వరం నియోజకవర్గంలోని ఆర్కేపురం డివిజన్లో విజయపురి కాలనీలో పర్యటించిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఎస్ఎన్‌డీపీ నాలాల నిర్మాణ పనులు తీవ్రంగా ఆలస్యమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాలువల పనులు పూర్తికాకపోవడంతో ట్రాఫిక్ సమస్యలు, రాకపో కలకు అంతరాయం ఏర్పడుతోందన్నారు.ఇప్పటికే వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో పనులను వేగవంతం చేసి వెంటనే పూర్తి చేయాలని అధికారులను కోరారు. మధ్యలో నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించి, వర్షాల సమయంలో నగరం మునిగిపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నగరాభివృద్ధి దృష్ట్యా మంచి ఆలోచనతో ఎస్ఎన్‌డీపీ నాలాల ప్రాజెక్టును ప్రారంభించారని, అయితే ప్రస్తుతం పనులు నత్తనడకన సాగుతున్నాయని విమర్శించారు. దాదాపు రెండు సంవత్సరాలుగా పనులు కొనసాగుతున్న ప్పటికీ ఇంకా పూర్తి కాలేదని పేర్కొన్నారు.అలాగే నగరంలో చెత్త సమస్య, తాగునీటి ఇబ్బందులు కూడా తీవ్రమవుతున్నాయని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా జరుగుతోందని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మున్సిపల్ శాఖ అధికారులు బాధ్యతగా పనిచేసి చెత్త తొలగింపు, కాలువల శుభ్రత, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. వర్షాకాలానికి ముందే అన్ని డ్రైనేజీ, నాలాల పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అలాగే నగరంలోని మూడు కార్పొరేషన్లకు స్పష్టమైన బాధ్యతలు కేటాయించి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఆర్కేపురం డివిజన్, సరూర్నగర్ డివిజన్, ఎన్టీఆర్ నగర్ డివిజన్ చెందిన నాయకులు పాల్గొన్నారు.

## కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్‌కు శుభాకాంక్షల వెల్లువ



**మెట్రో న్యూస్, కూకట్‌పల్లి :** తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన బండి రమేష్ ను మంగళవారం ఈసీఐఎల్, కాప్రా, దమ్మాయిగూడ, తార్నాక, కమ్మ సంఘాల ప్రతినిధులు కలసి అభినందనలు తెలిపారు. రమేష్ ను తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కమ్మ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. బండి రమేష్ మాట్లాడుతూ, కమ్మవారి ఐక్యత కోసం, కమ్మవారి పిల్లల భవిష్యత్తు కోసం శాయశక్తుల కృషి చేస్తానని, ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉంటానని చెప్పారు.కాప్రామాజీ కార్పొరేటర్ పాతూరి రామారావు, అడుసుమల్లి చిట్టి వీరయ్య, మన్నే నాగ మల్లేశ్వరి, వేమూరి రమేష్ బాబు, రాంబాబు, కొల్లి కల్పన చౌదరి, దుద్దిపూడి శ్రీనివాసరావు, మాధవి, గద్దె భవాని, ముప్పాళ్ళ నవీన్ చౌదరి, జిపి చౌదరి, నాగేశ్వరరావు, చంద్రమౌళి పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ



**మెట్రో న్యూస్ ప్రతినిధి, శేరిలింగంపల్లి/రంగారెడ్డి :** మైలార్ దేవ్ పల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి.స్వర్ణ కుమారి అకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో పని చేస్తున్న సిబ్బంది వివరాలను, సిబ్బంది హాజరు పట్టికను,హాస్పిటల్ లోని బెడ్లను, మెడిసిన్ ఎక్స్పైరీ డేట్ లను హాస్పిటల్ ఆవరణను పరిశీలించారు. గర్భిణీలకు సరైన వైద్య సేవలు అందుతున్నాయా అని వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల వైద్య సేవలను పరిశీలించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసుపత్రిలో డెలివరీల సంఖ్య పెరిగేలా చూడాలని ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా క్లీనిక్ ఏర్పాటు చేయాలని అలాగే మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని రక్తహీనత ఉన్నవారికి సరైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వారు వేచి ఉండే ప్రాంతంలో కూర్చునే ఏర్పాట్లు, త్రాగు నీరు వంటి సౌకర్యాలు కల్పించాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలు చేరుకోవాలని, వైద్యులు మరియు సిబ్బంది ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల సేవా భావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెట్రో రైలులో వినూత్న నిరసన



**మెట్రో న్యూస్.ఎల్ బి నగర్ :** పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్‌నిరసన కార్యక్రమంలో పాల్గొన్న యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి , యువజన కాంగ్రెస్ రాష్ట్ర సహా ఇంచార్జ్ రోషిణి జైస్వాల్ ఈ కార్యక్రమంలో ఐ వై సి అధికార ప్రతినిధి రాణీ రాథోర్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు యరమల రామచంద్రారెడ్డి, చంద్రిక యువజన కాంగ్రెస్ రాష్ట్ర సెక్రెటరీ చాకలి శైలేందర్, హైదరాబాద్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి హజార్ అన్సారీ తదితరులు పాల్గొన్నారు.


## ఐపీఎల్ టికెట్ల దోపిడీ కేసు ఛేదన

**- సరూర్‌నగర్ పోలీసుల చాకచక్యంనగదు,**

**మొబైల్ ఫోన్లు స్వాధీనం**

**మెట్రో న్యూస్, సరూర్‌నగర్:** సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన ఐ పి ఎల్ టికెట్ల దోపిడీ కేసును పోలీసులు వేగంగా ఛేదించారు. ఈ నెల 16వ తేదీ సాయంత్రం 7:30 గంటల సమయంలో కర్మన్‌ఘాట్‌లోని మండమల్ల ఎక్స్ రోడ్ వద్ద, తాము ఎస్ ఓ టి పోలీసులమని బెదిరిస్తూ ఇద్దరు వ్యక్తులు బాధితుల నుంచి ఐ పి ఎల్ టికెట్లు బలవంతంగా తీసుకుని, అదనంగా రూ.10 వేల నగదును ఆన్‌లైన్ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేయించుకుని పరారయ్యారు.బాధితుల ఫిర్యాదు మేరకు సరూర్‌నగర్ పోలీసులు క్రైమ్ నెంబర్ 515/2026 కింద సెక్షన్లు 204, 308(2) ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ చి. శేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టి, ఈ నెల 18వ తేదీ సాయంత్రం సైదాబాద్ కాలనీ ప్రాంతంలో నిందితులు కె. శివ ప్రకాష్, ఎస్. సాకేత్ రెడ్డిలను అదుపులోకి తీసుకుకోవడం జరిగింది.వారి వద్ద నుంచి బలవంతంగా ట్రాన్స్‌ఫర్ చేయించుకున్న రూ.7 వేల నగదుతో పాటు రెండు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.కేసును త్వరితగతిన ఛేదించిన క్రైమ్ సిబ్బందినీ సరూర్‌నగర్ ఎస్ హెచ్ ఓ ఎన్. శ్రీశైలం అభినందించడం జరిగింది.

## కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం : ఎమ్మెల్యే కృష్ణారావు



**మెట్రో న్యూస్, కూకట్‌పల్లి :** ఎస్ఐఆర్ పేరిట కూకట్‌పల్లి నియోజకవర్గంలో అక్రమంగా ఓట్లు తొలగిస్తున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం ఏర్పాటైన కేపీహెచ్‌బీ కాలనీ, బాలాజీనగర్ డివిజన్లకు చెందిన పార్టీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ సర్కార్ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో చేసుకున్న అభివృద్ధి తప్ప కాంగ్రెస్ పాలనలో ఒక్కటి ముందుకు వెళ్లలేదన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ పాలనపై విసిగెత్తిపోయారన్నారు. ఈ నెల 25వ తేదీన కేటీఆర్ అధ్యక్షతన జరుగు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి ప్రతి ఒక్కరు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, పి.శ్యామలరాజు, బండి, మధుసూదనరెడ్డి, యర్రా నాగేశ్వరావు, బసల శ్రీనివాసరావు, సాయిచౌదరి, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరాజు, జగన్, ధారాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా పరిధిలో సభ ఏర్పాటు

**- ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల గురించి వివరించాలి**

**- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**



**వికారాబాద్, మెట్రో న్యూస్ :**వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్సు హాలులో వివిధ శాఖల జిల్లా అధికారుల మంగళవారం తో ఏ ర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పరిదిలో ఉన్న జిల్లాలో ఉండే వివిధ శాఖల అధికారులు జిల్లా స్థాయి డేటా ఇవ్వాలని,వివిధ శాఖ లలో ప్రభుత్వము చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలపై చేసిన పురోగతి పై వివ రించాలని సూ చించారు.ఇప్పటివరకు గ్రామ, మండల, నియోజకవర్గం పరిదిలో సభలు నిర్వహించామని, ఆరోగ్యం, వ్యవసాయం, విద్యా వారోత్స వాలు, వెల్ఫేర్ వీక్, బడిబాట, క్రీడలు, టూరిజం, వారోత్సవాలు నిర్వహిస్తున్నా మన్నారు. జిల్లా సభ నిర్వహణకు ప్రోటోకాల్ ప్రకారం అతిదులను ఆహ్వానించాలని, ప్రోటోకాల్ వంద శాతం అమలు చేయాలనీ జిల్లా సభ నిర్వహణలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలనీ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జడ్ పి సి ఇ ఓ సుదీర్, డి ఆర్ డి ఎ శ్రీనివాస్, సి పి ఓ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

## యుజీడీ నిర్మాణం పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ డీవీ గౌడ్



**మెట్రో న్యూస్, కూకట్‌పల్లి :** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని తులసినగర్ 2 కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ లైన్ నిర్మాణం పనులను డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ సహకారంతో డివిజన్ లో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ లైన్ నిర్మాణం పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణగౌడ్, పోశెట్టిగౌడ్, నాగేష్ గౌడ్, అభిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలి

అమరావతి, మే 19 : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరోగ్యం గురించి కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి (Pralhad Joshi) ఫోన్ చేసి ఆరా తీశారు. ఇటీవల పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కొన్నిరోజుల క్రితం పవన్ కల్యాణ్‌కు హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆస్పత్రిలో ముక్కుకు సంబంధించిన శస్త్రచికిత్స జరిగిన విషయం తెలిసిందే.



# బోటూ మనదే.. వేటా మనదే..

నెల్లూరు, మే 19: మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం తుమ్మలపెంటలో 'మత్స్యకారుల సేవలో' పథకం కింద రూ.262 కోట్ల నిధులను సీఎం విడుదల చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. చరిత్రలో తొలిసారి రూ.262 కోట్లు మత్స్యకారుల ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. రూ.3,256 కోట్లతో 9 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. 'బోటు మనదే.. వేట మనదే' అని సీఎం అన్నారు. 'మన జలాల్లోకి వేటకి వస్తే వెంటాడతాం. మన రాష్ట్ర తీరంపై మనకే పూర్తి హక్కులు. ఇతర రాష్ట్రాల బోట్లు వస్తే శాటిలైట్‌తో గుర్తిస్తాం' అని సీఎం వెల్లడించారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌పై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఫిషింగ్ హార్బర్‌లో మత్స్యకారులకు ఇబ్బందులు ఉండవన్నారు. జువ్వలదిన్నె హార్బర్‌ను త్వరలో పూర్తి చేస్తామని వెల్లడించారు. చేపలు మంచి ప్రొటీన్ అని.. చేపలు తింటే డయాబెటిస్ రాదన్నారు. 'మీ చేపల ఉత్పత్తులకు మార్కెటింగ్ మేనేజర్‌గా పనిచేస్తా' అని అన్నారు. 200 మెకనైజ్డ్ బోట్లు మంజూరుతో పాటు రాయితీ ఇస్తామన్నారు. అక్వాను ఎక్కువ చేయాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# వైసీపీకి షాక్.. 200 కుటుంబాలు టీడీపీ గూటికి..

విజయనగరం, మే 19 : విజయనగరం నగర రాజకీయాల్లో ఊహించని రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. స్థానిక తెలుగుదేశం పార్టీ (TDP) శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం నింపుతూ.. నగరంలోని 4వ డివిజన్‌కు చెందిన సుమారు 200 వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (YSRCP) కుటుంబాలు అధికారికంగా టీడీపీ గూటికి చేరాయి. ఈ భారీ వలసలు స్థానిక రాజకీయ వర్గాల్లో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. పార్టీ మారిన నాయకులకు, కార్యకర్తలకు విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొత్తగా చేరిన సభ్యులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులమయ్యామని, టీడీపీ సిద్ధాంతాలపై నమ్మకంతోనే తామంతా ఈ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు.
చేరికల అనంతరం ఎమ్మెల్యే అదితి గజపతి రాజు కార్యకర్తలను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. విజయనగరంలో టీడీపీ గ్రాఫ్‌ను మరింత పెంచేందుకు, పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల కష్టాలను తీర్చడమే తెలుగుదేశం పార్టీ ఏకైక లక్ష్యమని వ్యాఖ్యానించారు. నాయకులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. పార్టీ కోసం నిరంతరం శ్రమించే ప్రతి కార్యకర్తకూ, నాయకుడికీ పార్టీలో ఖచ్చితంగా తగిన గుర్తింపు, గౌరవం దక్కుతాయని హామీ ఇచ్చారు. విజయనగరం జిల్లాలో ఈ వలసలు రాబోయే రోజుల్లో స్థానిక రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చే అవకాశాలు ఉన్నాయి. స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని టీడీపీ ఇప్పటికే అన్ని డివిజన్లలో పార్టీ విస్తరణ కార్యక్రమాలను ముమ్మరం చేసింది. వైఎస్సార్‌సీపీకి గట్టి పట్టున్న డివిజన్ల నుంచి ఒకేసారి వందల సంఖ్యలో కుటుంబాలు టీడీపీలో చేరడంతో వైసీపీ మరింత బలహీనపడే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిణామాలు విజయనగరంలో టీడీపీని తిరుగులేని శక్తిగా ఎదిగేందుకు దోహదపడుతున్నాయని పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి.


# టీడీపీ అబద్ధాలు చెప్పదు.. ప్రచారాలు చేసుకోదు

## మంత్రి అచ్చెన్నాయుడు

నెల్లూరు, మే 19: టీడీపీ స్థాపించిన నాటి నుంచి పార్టీకి, ఎన్టీఆర్, చంద్రబాబుకి ఎన్నెన్నో కష్టాలు వచ్చాయని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మత్స్యకారులు కుటుంబ సభ్యుల్లా పార్టీతో ఉన్నారని తెలిపారు. టీడీపీ అబద్ధాలు చెప్పదని... ప్రచారాలు చేసుకోదన్నారు. ప్రజలకు ఏమి కావాలో అదే చేస్తుందని స్పష్టం చేశారు. 2014 - 2019 రాష్ట్రానికి, మత్స్యకారులకి స్వర్ణయుగమన్నారు. 2019 ఎన్నికల్లో ఓ దుర్మార్గుడి మాయ మాటలు నమ్మామని.. కులాల్లో చిచ్చుపెట్టారని అన్నారు. చిన్న ఏమర పాటుతో రాష్ట్రం 25 ఏళ్లు వెనక్కి తీసుకువెళ్లారని విమర్శించారు. ప్రపంచంలో ఏపీని అసహ్యించుకునేలా చేశారని మండిపడ్డారు. చంద్రబాబు మళ్లీ సీఎం అయ్యాక.. పరిశ్రమలు వస్తున్నాయని మంత్రి తెలిపారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి ఎవరు చేశారో ఆలోచించాలన్నారు. వైసీపీ పేరు, ఆ నాయకుడి పేరు చెప్పనని... అవి చెబితే దరిద్రం చుట్టు కుంటుందంటూ వ్యాఖ్యానించారు. ఆ ఐదేళ్లలో ఏ సబ్సీడీలు ఇచ్చారో చెప్పాలని ఛాలెంజ్ విసిరారు. బీమా సొమ్ము, ఆయిల్ సబ్సీడీ డబ్బులు బకాయిలు పెట్టారని ఆరోపించారు. ఇతర రాష్ట్రాల మర బోట్ల ఆగడాలని పూర్తిగా



అరికట్టామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.



# ఆ బోట్లపై నిఘా పెంచాలి..

నెల్లూరు, మే 19: ఏపీ సముద్ర తీర ప్రాంత భద్రతపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. సముద్రంలో నిరంతర గస్తీ కోసం పలు శాఖల అధికారులు, స్థానిక మత్స్యకారులతో సీ పెట్రోలింగ్ జాయింట్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని దిశానిర్దేశం చేశారు. నెల్లూరు సముద్ర తీరంలో నిరంతర గస్తీ కోసం ఏర్పాటు చేసిన జాయింట్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్ పెట్రోలింగ్ కేంద్రాన్ని సీఎం చంద్రబాబు సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. డ్రోన్ల ద్వారా గస్తీ నిర్వహిస్తూ, హెచ్చరికలు జారీ చేసే సాంకేతిక పరిజ్ఞానాన్ని అధికారులు ప్రదర్శించారు. తమిళనాడు, పాండిచ్చేరి మరబోట్ల కదలికలపై శాటిలైట్ చిత్రాల సాయం తీసుకోవాలని ఆదేశించారు. జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థలను విస్తృతంగా వినియోగంలోకి తేవాలని సూచించారు. ఏపీ వ్యాప్తంగా ఫిష్ సీడ్ ఉత్పత్తిని పెంచాలని అధికారులకు సీఎం చంద్రబాబు మార్గనిర్దేశం చేశారు.



# వీటి పెంపకంతో ఆదాయం గ్యారెంటీ!

యాడికి(అనంతపురం): పంటల సాగులో నష్టాల పాలవుతున్న రైతులు పందుల పెంపకం పట్ల ఆసక్తి చూపుతున్నారు. తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందుతున్నారు. పందులు వేగంగా పెరుగుతూ 6 నుంచి 8 నెలల్లోనే విక్రయానికి వస్తున్నాయి. ఎక్కువ పిల్లలను ఉత్పత్తిచేసే సామర్థం కారణంగా పందుల పెంపకం లాభదాయకంగా మారుతోంది. ప్రభుత్వం 50శాతం సబ్సిడీతో రుణాలు ఇస్తుండడం పందుల పెంపకంలో రైతులకు ఎంతో తోడ్పాటు లభిస్తోంది. దీనిని సద్వినియోగం చేసుకుంటూ పందుల ఫాం ఏర్పాటు చేశాడు మండలంలోని తిప్పారెడ్డిపల్లికి చెందిన నాగిరెడ్డి. ఆయన బాటలోనే నిట్టూరు, కమలపాడు గ్రామాలకు చెందిన కొందరు రైతులు పందుల పెంపకం చేపడుతున్నారు. అందుకోసం గ్రామానికి దూరంగా తోటల్లో షెడ్లు వేశారు. వాటి లోపల తేమలేని శుభ్రమైన కాంక్రీట్ నేలతో ఉండేలా ఏర్పాటు చేసుకున్నారు. పెద్ద పందికి 12, పిల్లకు 4 చదరపు అడుగుల స్థలం ఉండేటట్లు గడులు ఏర్పాటు చేశారు. ప్రతి గడిలో పందులు తాగడానికి నీటికోసం ప్రత్యేక ఏర్పాటు, వ్యర్థాలు బయటకు పంపడానికి డ్రైనేజీ సిద్ధం చేశారు. పందులకు రోజులో రెండుసార్లు దాణా అందిస్తున్నారు. ప్రతి మూడు కిలోల దాణాకు పంది కిలో బరువు పెరుగుతుంది. 50కిలోల దాణా ప్యాకెట్‌ను రూ.1,500 ఖర్చుచేసి కొంటున్నారు. పంది ఏడాదికి రెండు ఈతలు ఈనుతోంది. వీటిని సంరక్షించుకుంటూ యూనిట్ల సంఖ్య పెంచుకుంటూ పోవడమే పందుల పెంపకంలో లాభాలు కురిపిస్తోంది. ఫాంలో యూనిట్ల ప్రకారం పందులు కొనుగోలు చేస్తారు. యూనిట్‌లో 10 ఆడ, ఒక మగ పంది ఉంటాయి. పందుల రకాలను బట్టి యూనిట్ ధర రూ.3.5 లక్షల నుంచి రూ.5 లక్షలు పలుకుతోంది. పందుల ఫాం యజమానులు మగ పందులను మాంసం కోసం ఎక్కువగా విక్రయిస్తుంటారు. ప్రస్తుతం పందిమాంసం బెంగళూరు మార్కెట్‌లో కిలో రూ.160 నుంచి 180 ధర పలుకుతున్నట్లు పెంపకందారులు చెబుతున్నారు. పందుల పెంపకం లాభదాయకం. ఫాం ప్రారంభించిన ఏడాది నుంచి లాభాలు ఆర్జించవచ్చు. పందుల యూనిట్ ఏర్పాటుకు రూ.15లక్షల వరకు ఖర్చు వస్తుంది. పందులను ఎక్కువగా బెంగళూరు మార్కెట్‌కు తరలించి, విక్రయిస్తాం. ఫాం ఏర్పాటుకు ప్రభుత్వం 50శాతం సబ్సిడీతో రుణం ఇస్తుంది. దీనిని సద్వినియోగం చేసుకుని, లాభాలు గడించవచ్చు.

# దోర్నాలలో కొత్త ఆర్టీసీ బస్టాండ్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయాణికులకు ఒక అద్భుతమైన తీపి కబురు అందించింది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీశైలానికి వెళ్లే భక్తులకు ఎంతో కీలకమైన పెద్దదోర్నాలలో సరికొత్త ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు కాబోతోంది. ఈ నూతన ఆర్టీసీ బస్టాండ్ భవన నిర్మాణ పనులకు సంబంధించి ప్రభుత్వం తొలి విడత కింద రూ.40 లక్షల నిధులను అధికారికంగా మంజూరు చేసింది. ఈ నెల 21వ తేదీన ఈ నూతన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసేందుకు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు. మార్కాపురం ప్రాంత పరిధిలో ఉండే దోర్నాల పట్టణ ప్రజల



30 ఏళ్ల నిరీక్షణకు ఎట్టకేలకు తెరపడింది. ప్రతి రోజూ శ్రీశైలం వెళ్లే వందలాది ప్రైవేట్ వాహనాలతో పాటు దాదాపు 200కు పైగా ప్రభుత్వ బస్సులు ఈ కూడలి నుంచే రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే ఇక్కడ సరైన నిలుపుదల సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. గతంలో కొన్ని ల్యాండ్ వివాదాలు, కోర్టు కేసుల వల్ల ఆలస్యమైనప్పటికీ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం పక్కనే ఉన్న ఆర్ అండ్ బీ స్థలాన్ని కూడా కేటాయించడంతో ఈ ప్రాజెక్టు ముందుకు సాగుతోంది. మెరుగైన వసతులు అందుబాటులోకి కలెక్టర్ పరిపాలన అనుమతులు లభించడంతో పాటు నిధులు కూడా విడుదల కావడంతో పనుల ప్రారంభానికి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. నటరాజ్ జంక్షన్ సమీపంలో సుమారు 96 సెంట్ల విస్తీర్ణంలో అన్ని రకాల ఆధునిక వసతులతో ఈ భవనాన్ని నిర్మించనున్నారు. ఈ నూతన రవాణా కేంద్రం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే స్థానిక ప్రయాణికుల కష్టాలు తీరడంతో పాటు, దూరప్రాంతాల నుండి వచ్చే శివభక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతి లభిస్తుంది.

# ఏపీ మోడల్‌కు కేంద్రం ఓకే.. దేశవ్యాప్తంగా '10శాతం' నూకల బియ్యం

న్యూఢిల్లీ, మే 19: కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని మంత్రి నాదెండ్ల మనోహర్ ఢిల్లీలో కలిసి ముఖ్యమైన అంశాలపై చర్చించారు. భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ), కేంద్ర ప్రజా పంపిణీ వ్యవస్థ, ఆహార శాఖ ఉన్నతాధికారులతో కూడా ఏపీ మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దేశవ్యాప్తంగా 'ప్రజా పంపిణీ వ్యవస్థ' ద్వారా సరఫరా చేసే బియ్యంలో '10 శాతం' నూకల (బ్రోకెన్ రైస్) విధానానికి కేంద్రం అంగీకారం తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లో విజయవంతంగా అమలు చేసిన 10 శాతం నూకలు పైలట్ ప్రాజెక్ట్‌ను కేంద్ర ఉన్నతాధికారులతో సమగ్రంగా చర్చించామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ప్రజలకు అత్యంత నాణ్యమైన బియ్యం సరఫరా చేయడమే లక్ష్యంగా ఈ విధానానికి కేంద్రం సూత్రప్రాయంగా



ఆమోదం తెలిపిందని మంత్రి చెప్పారు. వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి దేశవ్యాప్తంగా 10 శాతం నూకలు విధానం



# వైఎస్ పేరు చెప్పుకొని సీఎం అయ్యారు..

విజయవాడ, మే19 : వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై (YS Jagan Mohan Reddy) కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల (YS Sharmila) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు జగన్ తూట్లు పొడిచారని ధ్వజమెత్తారు. ఈరోజు (మంగళవారం) విజయవాడ వేదికగా షర్మిల మీడియాతో మాట్లాడారు. నేటికి వైఎస్ రాజశేఖర్ రెడ్డిపై ప్రజలకు అపారమైన అభిమానం, ప్రేమ ఉన్నాయని వ్యాఖ్యానించారు. భూతద్దం పెట్టి వెతికినా వైఎస్ లాంటి వారు పుట్టరని చెప్పుకొచ్చారు. స్విచ్‌లు నొక్కడం తప్ప చేసిందేమీ లేదు.. వైఎస్ పేరు చెప్పుకుని జగన్ ఒక్క ఛాన్స్ అంటూ పాదయాత్ర చేశారని షర్మిల అన్నారు. ఆయన సీఎం అయ్యాక స్విచ్‌లు నొక్కడం తప్ప చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. కేవలం స్విచ్‌లు నొక్కితే మళ్లీ మళ్లీ సీఎంలు అవరనేది కొంతమంది తెలుసుకోవాలని హితవు పలికారు. ఈ మధ్య నాయకులు సీఎం అవగానే ఎంపీ, ఎమ్మెల్యేలకు కూడా అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని మండిపడ్డారు. వైఎస్సార్ రెండోసారి సీఎం అయ్యాక ప్రజల వద్దకు వెళ్లాలని నిర్ణయించారని.. ఈ క్రమంలో రచ్చబండకు వెళు తుండగా చనిపోయారని ప్రస్తావించారు. వైఎస్ ఆశయాలను నాశనం చేశారు.. తండ్రి ఆశయాలను సాధిస్తామని చెప్పి.. ఓట్లు వేయించుకున్న వారు.. ఆ తర్వాత ఆయన ఆశయాలనే నాశనం చేశారని షర్మిల దుయ్యబట్టారు. నిన్న సిగ్గులేకుండా వైసీపీ నేతలు ధర్నాలు చేశారని సెటైర్లు గుప్పించారు. వాళ్ల ప్రభుత్వంలో భారాలు మోపిన విషయాలు మరిచారా..? అని ప్రశ్నించారు. జగన్ సీఎం అయ్యాక కూడా ప్రధాని మోదీ చెప్పినట్లుగా తల ఆడించారని విమర్శించారు. బీజేపీతో జగన్ అక్రమ పొత్తు పెట్టుకున్నారని షర్మిల ఎద్దేవా చేశారు.

# అమ్మ క్షేమం – దేశ సౌభాగ్యం



2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలంటే మహిళలు, పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని మాజీ కేంద్ర మంత్రి మీనాక్షి లేఖి స్పష్టం చేశారు. గర్భధారణ అనేది భయాందోళనతో కూడిన ప్రక్రియ కాకూడదని, ఇది ఒక సహజమైన వేడుకలా సాగాలని ఆమె పిలుపునిచ్చారు.



టైమ్స్ ఫ్యూచర్ ఆఫ్ మెటర్నిటీ 2026 కార్యక్రమంలో మాతృత్వ ఆరోగ్య విధానాలు గురించి నిపుణులు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో మీనాక్షి లేఖి మాట్లాడుతూ, మానవుల మనుగడ పూర్తిగా మాతృత్వంపై ఆధారపడి ఉంటుందని, 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశం అనే లక్ష్యాన్ని చేరుకోవాలంటే మహిళలు, పిల్లల సంక్షేమం కూడా ముఖ్యమని తెలిపారు. ఇది లేకపోతే భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా లక్ష్యాన్ని చేరుకోలేదని వారు స్పష్టం చేశారు.

మహిళలు, పిల్లల సంక్షేమాన్ని పట్టించుకోవాలి

అయితే, మాతృత్వ భవిష్యత్తు అనేది దేశ భవిష్యత్తు మాత్రమే కాదని, మానవ భవిష్యత్తు కూడా అని మీనాక్షి లేఖి అన్నారు. మహిళలు, పిల్లల సంక్షేమాన్ని పట్టించుకోవాలని, అలా పట్టించుకోకుండా ఏ దేశమూ అభివృద్ధి చెందిన దేశంగా చెప్పుకోలేదని వారు అభిప్రాయపడ్డారు. మాతృత్వ భవిష్యత్తే దేశ భవిష్యత్తు, మానవ భవిష్యత్తు కూడా అని స్పష్టం చేశారు. మాతృత్వాన్ని నేరుగా మానవ జీవితం నిరంతర కొనసాగింపుతో వారు అనుసంధానించారు.

తల్లి ఆరోగ్యంగా ఉండాలి

మహిళలు, పిల్లలు సురక్షితంగా ఉండాలని, ఆరోగ్యంగా ఉండాలని, అలా లేకపోయినట్లయితే అభివృద్ధి చెందిన దేశం అనే భావన అసంపూర్ణమని తెలిపారు. తల్లి ఆరోగ్యం బాగోకపోతే శిశు సంరక్షణ కూడా సమర్థవంతంగా ఉండదని చెప్పారు. మహిళ ఎప్పుడైతే ఆరోగ్యంతో ఉంటుందో, సరైన సంరక్షణలో ఉంటుందో, పిల్లల సంరక్షణ కూడా మంచి స్థితిలో ఉంటుందని అన్నారు. ఒకవేళ మహిళ ఆరోగ్యంగా లేకపోతే పిల్లల సంరక్షణ కూడా సరిగ్గా ఉండదని తెలిపారు. కనుక ప్రాధాన్యత మొదట తల్లికి ఇవ్వాలని, సామాజిక వ్యవస్థలో ఉన్న ప్రత్యేకతలను అర్థం చేసుకోవాలని సూచించారు.

పేద కుటుంబాల్లో కూడా సహాయం

ఒక బిడ్డ పుట్టినప్పుడు సమాజం కలిసి వస్తుందని, భారతదేశంలో తల్లిగా మారడం ఇతర దేశాలతో పోల్చుకుంటే సులభమని చెప్పారు. ఎందుకంటే ఇక్కడ అనుభవజ్ఞులైన మహిళలు ఎప్పుడూ కూడా చుట్టూ ఉంటారని అన్నారు. అతి పేద కుటుంబాల్లో కూడా సహాయం ఎప్పుడూ లభిస్తుందని వారు తెలిపారు. ఇప్పుడు చూస్తున్నట్లయితే పరిస్థితులు మారిపోయాయని, గర్భధారణపై భయం పెరుగుతోందని, అధిక వైద్యీకరణ కారణమై ఉండొచ్చని వారు అభిప్రాయపడ్డారు. మాతృత్వాన్ని భయాందోళనగా మార్చేశారని, అది పోవాలని వారు స్పష్టం చేశారు.



# బాధగా ఉందా.. కొత్తబట్టలు వేసుకోండి..!

ఇంట్లో అమ్మ తిట్టింది. ఆఫీసులో ప్రాజెక్టు పూర్తిచేయలేదని బాస్ అరిచారు. ఈరోజు మనసేం బాలేదు. ఏ పనీ చేయాలనిపించట్లేదు... మీ ఆలోచనలూ ఇలానే ఉన్నాయా? అయితే కొత్త బట్టలు వేసుకోమంటున్నారు సైకాలజీ నిపుణులు. మనసు బాగోకపోతే కొత్త బట్టలు అంటున్నారేంటీ అని ఆశ్చర్యపడకండి. దీన్నే ఎన్‌క్లాత్డ్ కాగ్నిషన్ అంటున్నారు నిపుణులు. మనసు బాలేనప్పుడు ఇదొక థెరపీలా పనిచేస్తుందట. మనకు తెలియకుండానే మనలో ఒకరకమైన ఆత్మవిశ్వాసం, ఉత్సాహమూ పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు, మన ఆలోచనా విధానంలో మార్పుని తీసుకొస్తాయట. బాధ కలిగించే ఆలోచనల నుంచి దృష్టిని మళ్లించడానికి ఇదీ ఒక మార్గం. నూతన వస్త్రలు ధరించినప్పుడు కనీసం ఒక్కసారైనా మనల్ని మనం అద్దంలో చూసుకోవడం వల్ల నెగెటివ్ ఆలోచనలు దూరం అవుతాయి. జీవితంలో కొన్ని విషయాలు మన చేతిలో ఉండవు. కానీ మన అలంకరణ మాత్రం మన చేతుల్లోనే ఉంటుంది. బాధలో ఉన్నప్పుడు మనల్ని మనం నిర్లక్ష్యం చేస్తాం. అందుకే అలాంటప్పుడు కొత్తవో, ఉన్న వాటిల్లో మంచివో వేసుకోవడం, మనకి నచ్చినట్లు ముస్తాబవ్వడం, షాపింగ్ చేయడం వంటివన్నీ మనలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి. ఇవి కొత్త పద్ధతులేం కాదు. సెల్ఫీ ఒక భాగమే. అందుకే అప్పుడప్పుడు ఇలా చిన్న చిన్న మార్పులు చేసుకుంటే మానసికంగా ఉల్లాసంగా ఉంటుందిc అంటున్నారు నిపుణులు. ఈసారి ఎప్పుడైనా మనసు బాగోకపోతే కొత్త బట్టలు వేసుకుంటారుగా మరి!

# నట్స్ తినండి.. నాజూగ్గా ఉండండి..



ఆరోగ్యకరమైన ఆహారం అనగానే అందరికీ ఠక్కున గుర్తొచ్చేవి నట్స్, డ్రై ఫ్రూట్స్. వీటిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు, ఫైబర్, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యం నుంచి మెదడు పనితీరు, మెరిసే చర్మం వరకు అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయంటున్నారు. బాదం :ఇందులో విటమిన్ ఇ, మెగ్నీషియం, ఫైబర్, ప్రొటీన్, కాల్షియం, ఆరోగ్యకరమైన కొవ్వులు, పొటాషియం, జింక్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయంటున్నారు నిపుణులు. ఇవి చర్మ సంరక్షణకు ఉపయోగపడటంతోపాటు గుండె సమస్యల బారిన పడకుండా బీపీని అదుపులో ఉంచుతుందని చెబుతున్నారు. బాదంలో ఉండే ఫైబర్.. రక్తంలో గ్లూకోజ్ లెవల్స్
ను మరింత స్థిరంగా ఉంచుతుందని వివరిస్తున్నారు. ఫలితంగా, రక్తంలో షుగర్ పెరుగుదలను తగ్గిస్తుందని పేర్కొంటున్నారు. ఈ క్రమంలో బాదం పప్పులు రోజుకు 6 నుంచి 7 వరకు తినొచ్చని సలహా ఇస్తున్నారు. వీటిని నేరుగా కంటే నానబెట్టినవి తినడం వల్ల పోషకాలు అధికంగా అందుతాయని తెలియజేస్తున్నారు. ప్రతిరోజూ బాదం పప్పులను తీసుకోవడం వల్ల గుండె, పేగు ఆరోగ్యంపై సానుకూల ప్రభావం ఉంటుందని పేర్కొంది.
బాదం

వాల్‌నట్స్ : ఇందులో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి మెదడు పనితీరును మెరుగుపరిచి, జ్ఞాపకశక్తిని పెంచడంతోపాటు గుండె ఆరోగ్యానికి, కొన్ని రకాల క్యాన్సర్లను నివారించడంలో సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు.

అక్రోట్లు : ఇందులో మెదడు పనితీరుకు మద్ధతు ఇచ్చే ఒమేగా -3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయంటున్నారు నిపుణులు. ఇవి శరీరంలో వచ్చే వాపును తగ్గిస్తాయని చెబుతున్నారు. రోజూ అక్రోట్లను తినడం వల్ల జ్ఞాపకశక్తి పెరగడంతో పాటు గుండె ఆరోగ్యంగా ఉంటుందని వివరిస్తున్నారు. అంతేకాదు, ఒత్తిడి కూడా తగ్గుతుందని తెలియజేస్తున్నారు.

పిస్తా పప్పు

పిస్తా పప్పు : పిస్తా పప్పులలో కంటిచూపును రక్షించే లూటిన్, జియాక్సంతిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. రోజువారీ ఆహారంలో ఒక గుప్పెడు పిస్తా పప్పులను చేర్చుకోవడం వల్ల బరువు నియంత్రణలో ఉంటుందని అంటున్నారు. ఇవి మంచి కొలె(స్టాల్ స్థాయిలను పెంచి గుండె సంబంధింత జబ్బులను తగ్గించడంలో సహాయపడతాయని పేర్కొంది.

జీడిపప్పు : ఇందులో ఐరన్, మెగ్నీషియం, జింక్ వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉంటాయి. ఇవి ఎముకలను బలోపేతం చేయడంతోపాటు గుండె ఆరోగ్యానికి, బరువు తగ్గడానికి, డయాబెటిస్ నియంత్రణకు సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా, ఇందులోని మెగ్నీషియం లెవల్స్ ఎక్కువగా ఉండటం వల్ల నిద్రలేమి సమస్యలు ఉన్న వారికి మంచి ఆహారమని సూచిస్తున్నారు. వీటిని రోజుకి 3 నుంచి 4 వరకు తినొచ్చని సలహా ఇస్తున్నారు.

వేరుశనగలు : వేరుశనగలు మిగిలిన నట్స్‌లాగే ఆరోగ్య ప్రయోజనాలు అందిస్తాయంటున్నారు నిపుణులు. వీటిలో ప్రొటీన్, ఫోలేట్, నియాసిన్ ఎక్కువగా ఉండటం వల్ల కండరాల నిర్మాణానికి, మెదడు అభివృద్ధికి మంచిదని చెబుతున్నారు. వీటిని తినడం వల్ల శక్తి స్థాయిలు పెరగడంతోపాటు గుండె సమస్యల నుంచి రక్షిస్తుందని వివరిస్తున్నారు.

మఖానా : ఇప్పుడు సూపర్ ఫుడ్
గా పేరొందిన వాటిల్లో మఖానా ఒకటి. అధిక సంఖ్యలో ప్రొటీన్లు, విటమిన్లు, క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు ఇందులో పుష్కలంగా ఉంటాయంటున్నారు నిపుణులు. వీటిలో తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ కంటెంట్ ఉండటం వల్ల బరువు అదుపులో ఉంటుందని చెబుతున్నారు. అలాగే, ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఆక్సీకరణ ఒత్తిడిని ఎదుర్కోవడంతో పాటు చర్మాన్ని ఆరోగ్యంగా, వృద్ధాప్య ఛాయలు తగ్గిస్తాయని అంటున్నారు. వీటిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువ ఉండటం వల్ల రక్తంలో గ్లూకోజ్ లెవల్స్ నియంత్రించడానికి సహాయపడతాయని తెలియజేస్తున్నారు. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తపోటు నియంత్రణ ఉంటుందని పేర్కొంది.

మెట్రో




## ఔషధ గుణాల ఖజానా నెల ఉసిరి: బెనిఫిట్స్

ఉసిరికాయ అంటే తెలియని వారు ఉసిరి అంటే ఇష్టపడని వారు వుండరు. ఈ ఉసిరి మన శరీరానికి చేసే అద్భుతమైన ప్రయోజనాల గురించి మీరు ఎన్నో సార్లు విని వుంటారు. ఆయుర్వేదంలో దీనికి ఉన్న ప్రాముఖ్యత అంతా ఇంతా కాదు. చిన్న ఉసిరి కాయలను పోలి ఉండే ఆకులతో ఉండే ఈ మొక్క, మొండి రోగాలను సైతం నయం చేయగల శక్తిని కలిగి ఉంది. ముఖ్యంగా కాలేయ సంబంధిత సమస్యలకు ఇది మేటి మందు. ఆధునిక కాలంలో మనం ఎదుర్కొంటున్న అనేక ఆరోగ్య సమస్యలకు నెల ఉసిరి. నెల ఉసిరి ని ఆయుర్వేదంలో 'భూమ్యామలకి' అని పిలుస్తారు. దీనికి ఉన్న అత్యంత విశిష్టమైన గుణం (కాలేయం)ను సంరక్షించడం.

## ఎండాకాలంలో రక్తపోటు నియంత్రణకు–ఇవి ట్రై చేస్తే బెటర్ అంటున్న నిపుణులు


వేసవి కాలంలో ఎండల తీవ్రతకు బీపీ హెచ్చుతగ్గులకు లోనయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా మహిళల్లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉండొచ్చని చెబుతున్నారు. ఇంటి పనులు అధికంగా చేయడం, హార్మోన్లలో తేడాలు, డీహైడ్రేషన్ వంటి కారణాలతో బీపీ పెరగవచ్చంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో రక్తపోటును అదుపులో ఉంచుకోవడానికి కొన్ని ఆహారాలను సూచిస్తున్నారు.

ద్రవ పదార్థాలు ఎక్కువగా : శరీరంలో నీటి శాతం తగ్గితే రక్తం చిక్కబడి బీపీ పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే, ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని సూచిస్తున్నారు. కొబ్బరి నీళ్లలో పొటాషియం పుష్కలంగా ఉంటుందని తెలియజేస్తున్నారు. ఇది సోడియం ప్రభావాన్ని తగ్గించి బీపీని నియంత్రిస్తుందని వివరిస్తున్నారు. అలాగే, పల్చటి మజ్జిగలో కొద్దిగా జీలకర్ర పొడి వేసుకుని తాగడం వల్ల శరీరం చల్లబడటమే కాకుండా జీర్ణక్రియ మెరుగుపడుతుందని పేర్కొంటున్నారు. అంతేకాకుండా, ఉప్పు తక్కువగా, పంచదార లేకుండా తీసుకునే నిమ్మరసం రక్తనాళాలను మృదువుగా ఉంచుతుందని చెబుతున్నారు.

ఈ ఫ్రూట్స్
తో : పొటాషియం అధికంగా ఉండే అరటి పండ్లను తినొచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇది శరీరంలోని అదనపు సోడియంను బయటకు పంపించడానికి సహాయపడుతుందని అంటున్నారు. ఫలితంగా బీపీ అదుపులో ఉంటుందని పేర్కొంటున్నారు. అలాగే, వేసవిలో దొరికే పుచ్చకాయలో ఎల్. సిట్రులిన్ అనే అమైనో యాసిడ్ ఉంటుందని వివరిస్తున్నారు. ఇది రక్తనాళాలపైనఒత్తిడిని తగ్గిస్తుందని తెలియ జేస్తున్నారు.అలాగే,సీజనల్‌గా వచ్చే తాటి ముంజలు, కర్భూజా పండ్లు శరీరానికి చలువ చేస్తాయని సూచిస్తున్నారు. రక్తపోటును అదుపులో ఉంచుకోవడానికి పండ్లు,కూరగాయలు, తృణధాన్యాలను పుష్కలంగా తినడం కూడా ముఖ్యమని పేర్కొంది.

సొరకాయతో : ఇందులో నీటి శాతం ఎక్కువగా, సోడియం తక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇది బీపీ ఉన్నవారికి మంచిదని సలహా ఇస్తున్నారు. అలాగే, మెగ్నీషియం, పొటాషియం మెండుగా ఉండే ఆకుకూరల్ని తీసుకోవాలని తెలియజేస్తున్నారు.





మెట్రో ఈవినింగ్స్ సినిమా

## మీ ఊహకు కూడా అందని కాక్టెయిల్ 2



వైవిధ్యమైన పాత్రలో ప్రేక్షకుల్ని అలరిస్తూ మెప్పిస్తుంటుంది కథానాయిక రష్మిక. ప్రస్తుతం ఆమె కాక్టెయిల్ 2 సినిమాతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఆమె, హిందీ హీరో షాహిద్ కపూర్, కృతి సనన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రమిది. హొమి అడజానియా దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్ను ఈ నెల 29న విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఇటీవలే ఈ చిత్రానికి సంబంధించిన మ్యూజికల్ ఈవెంట్ను నిర్వహించింది చిత్రబృందం. రష్మిక మాట్లాడుతూ.. కాక్టెయిల్ 2 చాలా భిన్నమైన చిత్రం. మీ ఊహకు కూడా అందదు. ముఖ్యంగా ఈ సినిమాలో కృతి అద్భుతంగా నటించింది. మాకు, షాహిదు మధ్య కెమిస్ట్రీ మరో స్థాయిలో ఉంటుంది. ఈ భిన్నమైన ప్రేమకథను అందరూ ఎంజాయ్ చేస్తారు. ఇప్పటి వరకూ మీరు చూసింది చాలా తక్కువ. ముందు ముందు మంచి సర్ప్రైజ్లు ఉన్నాయి. వాటిని చూడడం కోసం నేను కూడా ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా అని చెప్పుకొచ్చింది. మడాక్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం జూన్ 19న థియేటర్లలోకి రాబోతుంది.

## గర్ల్‌ఫ్రెండ్ అంటే బానిస కాదు!



ప్రముఖ గేయ రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు దర్శకత్వంలో లలిత అనే ఓ సినిమా రూపొందుతోంది. పి.సుధీర్ రాజు, డి.వైష్ణవి నేహా నిర్మిస్తున్నారు. నందిని టైటిల్ పాత్ర పోషిస్తోంది. అభిలాష్ పీలా, అఖిల్ వివాన్ హీరోలు. ఈ సినిమాని సోమవారం ప్రకటిస్తూ.. ఫస్టుక్ను విడుదల చేశారు. తన విశ్వాసం, వ్యక్తిత్వం కోసం నిలబడే ఓ మహిళ కథగా ఈ సినిమా తెరకెక్కుతోంది. ఈ నేపథ్యానికి తగ్గట్లే "గర్ల్ ఫ్రెండ్ అంటే బానిస కాదు.. అనే ఉపశీర్షిక ఆసక్తిరేకెత్తిస్తోంది. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడించనున్నారు.





## బాడీ షేమింగ్, సర్జరీ పుకార్లపై కీర్తి సురేష్ స్పందన

సినీ ఇండస్ట్రీలో తనదైన నటనతో ప్రత్యేకమైన ముద్ర వేసుకున్న నటి కీర్తి సురేశ్. 'మహానటి' చిత్రంలో సావిత్రి పాత్రలో ఆమె ఒదిగిపోయిన తీరు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. అలాగే ఆమెకు జాతీయ ఉత్తమ నటి అవార్డును కూడా తెచ్చిపెట్టింది. అయితే, ఇటీవలి కాలంలో కీర్తి సురేశ్ కాస్త స్లిమ్‌గా మారడంతో ఆమె లుక్‌పై సోషల్ మీడియాలో రకరకాల వార్తలు, పుకార్లు వస్తున్నాయి. ఆమె బరువు తగ్గడం వెనుక ఏదైనా సర్జరీ ఉందేమోనంటూ కొందరు నెటిజన్లు కామెంట్స్ చేశారు. ఈ రూమర్స్ అన్నింటికీ చెక్ పెడుతూ కీర్తి సోషల్ మీడియా వేదికగా ఒక ఎమోషనల్ పోస్ట్ షేర్ చేస్తూ, తన ఫిట్‌నెస్ జర్నీని పంచుకున్నారు.

## పెద్ది' ట్రైలర్ వచ్చేసింది




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ అభిమానులు మరియు సినీ ప్రేక్షకులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'పెద్ది' ట్రైలర్ ఎట్టకేలకు విడుదలైంది. 'ఉప్పెన' ఫేమ్ దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాపై ఇప్పటికే టాలీవుడ్‌లోనే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ క్రమంలోనే మే 18న ముంబైలోని ప్రముఖ జియో వరల్డ్ డ్రైవ్‌లో చిత్రయూనిట్ అత్యంత గ్రాండ్‌గా ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించింది.

## ఒక్క ప్లేస్ కోసం 5 జట్ల మధ్య పోటీ



**IPL 2026 PLAYOFF CHANCES HEAT UP!**

| | TEAM | M | W | L | NRR | PTS |
|---|---|---|---|---|---|---|
| 1 | RCB | 13 | 9 | 4 | +1.065 | 18 |
| 2 | GT | 13 | 8 | 5 | +0.400 | 16 |
| 3 | SRH | 12 | 7 | 5 | +0.331 | 14 |
| 4 | PBKS | 13 | 6 | 6 | +0.227 | 13 |
| 5 | RR | 12 | 6 | 6 | +0.027 | 12 |
| 6 | CSK | 12 | 6 | 6 | +0.027 | 12 |
| 7 | DC | 13 | 6 | 7 | -0.871 | 12 |
| 8 | KKR | 12 | 5 | 6 | -0.038 | 11 |

ఐపీఎల్ 2026 సీజన్ లీగ్ దశ ముగింపునకు వస్తుండటంతో ప్లేఆఫ్స్ రేస్ అత్యంత ఉత్కంఠభరితంగా మారింది. ఇప్పటికే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (RCB), గుజరాత్ టైటాన్స్ (GT), సన్‌రైజర్స్ హైదరాబాద్ (SRH) జట్లు పాయింట్ల పట్టికలో అగ్రస్థానాల్లో నిలిచి అధికారికంగా ప్లేఆఫ్స్ బెర్తులను ఖరారు చేసుకున్నాయి. ఇక మిగిలింది కేవలం ఒక్కటే ఒక్క స్థానం (4th Place). ఈ చివరి బెర్తును దక్కించుకునేందుకు పంజాబ్ కింగ్స్ (గ్రాదీఖూ), రాజస్థాన్ రాయల్స్ (RR), చెన్నై సూపర్ కింగ్స్ (CSK),



ఢిల్లీ క్యాపిటల్స్ (DC), కోల్‌కతా నైట్ రైడర్స్ (KKR) జట్ల మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. ఏ చిన్న సమీకరణ మారినా జట్ల జాతకాలు మారిపోయే పరిస్థితి కనిపిస్తోంది.

**రాజస్థాన్ రాయల్స్‌కు మెరుగైన అవకాశాలు.. సమీకరణాలివే!**

ప్రస్తుతం ఉన్న ఐదు జట్లలో 12 మ్యాచ్‌లు ఆడి 12 పాయింట్లతో ఉన్న రాజస్థాన్ రాయల్స్ (RR)కే ప్లేఆఫ్స్ చేరే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. రాజస్థాన్‌కు ఇంకా రెండు లీగ్ మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఈ రెండింటిలోనూ ఘన విజయం సాధిస్తే ఆ జట్టు సులభంగా 16 పాయింట్లతో నాలుగో జట్టుగా ప్లేఆఫ్స్‌కు అర్హత సాధిస్తుంది. ఒకవేళ రాజస్థాన్ తమ తదుపరి మ్యాచ్‌ల్లో పొరపాట్లు చేస్తేనే మిగిలిన జట్లకు లైన్ క్లియర్ అవుతుంది. ఆ జట్టు రన్ రేట్ కూడా మిగిలిన జట్లతో పోలిస్తే కాస్త కీలకంగా మారే అవకాశం ఉంది.

**పంజాబ్, కేకేఆర్, సీఎస్‌కే ఆశలు.. నెట్ రన్ రేటే కీలకం!**

మరోవైపు మిగిలిన నాలుగు జట్ల పరిస్థితి ఇతర మ్యాచ్‌ల ఫలితాలపై ఆధారపడి ఉంది. పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లు తమ రాబోయే మ్యాచ్‌ల్లో గెలిస్తే గరిష్ఠంగా 15 పాయింట్లను మాత్రమే సాధించగలవు. అలాగే డిఫెండింగ్ ఛాంపియన్స్ చెన్నై సూపర్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు గరిష్ఠంగా 14 పాయింట్లకు మాత్రమే పరిమితం కాగలవు. ఈ నాలుగు జట్లు ప్లేఆఫ్స్ చేరాలంటే.. తాము ఆడబోయే చివరి మ్యాచ్‌ల్లో ఖచ్చితంగా భారీ తేడాతో గెలవడమే కాకుండా, రాజస్థాన్ రాయల్స్ జట్టు తన చివరి రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడిపోవాలని ప్రార్థించాలి. దాంతో పాటు నెట్ రన్ రేట్ (NRR) కూడా ప్లస్‌లో ఉండేలా చూసుకోవడం ఈ జట్లకు అత్యంత అవసరం.


## మెట్రో స్పోర్ట్స్

## ధోనీ రికార్డును బద్దలుకొట్టిన సంజూ

ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (CSK) స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ అద్భుతమైన ఫామ్‌తో దూసుకుపోతూ సరికొత్త చరిత్ర సృష్టించాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ (SRH)తో జరిగిన నిన్నటి హై-వోల్టేజ్ మ్యాచ్‌లో శాంసన్ ఒక అరుదైన మైలురాయిని అందుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన కెప్టెన్, లెజెండరీ వికెట్ కీపర్ మహేంద్ర సింగ్ ధోనీ పేరిట సుదీర్ఘకాలంగా ఉన్న ఒక ఆల్‌టైమ్ రికార్డును సంజూ శాంసన్ బద్దలుకొట్టాడు. చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ తరఫున ఒకే ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన వికెట్ కీపర్ బ్యాటర్‌గా సంజూ సరికొత్త రికార్డును తన లిస్ట్‌లో వేసుకున్నాడు.

**13 ఇన్నింగ్స్‌ల్లోనే రికార్డు కొల్లగొట్టిన సంజూ**

గతంలో సిఎస్‌కే తరఫున వికెట్ కీపర్‌గా ఒకే సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన రికార్డు ఎంఎస్ ధోనీ పేరిట ఉండేది. ధోనీ 2013 ఐపీఎల్ సీజన్‌లో కీపర్‌గా 16 ఇన్నింగ్స్‌లలో కలిపి 461 పరుగులు సాధించాడు. అయితే, ఈ సీజన్‌లో సూపర్ ఫామ్‌లో ఉన్న సంజూ శాంసన్ కేవలం 13 ఇన్నింగ్స్‌ల్లోనే 477 పరుగులు చేసి ధోనీ రికార్డును దాటేశాడు. ఈ 2026 సీజన్‌లో సంజూ ఏకంగా 2 మెరుపు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీతో చెన్నై జట్టులోనే టాప్ స్కోరర్‌గా నంబర్ వన్ స్థానంలో కొనసాగుతున్నాడు. శాంసన్ బ్యాటింగ్ విశ్వరూపానికి ఈ గణాంకాలే నిదర్శనంగా నిలుస్తున్నాయి.



సంజూ శాంసన్ ఈ ఘనత సాధించినప్పటికీ, క్రికెట్ విశ్లేషకులు మరియు అభిమానుల మధ్య ఒక ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. మహేంద్ర సింగ్ ధోనీ లోయర్ ఆర్డర్‌లో (నెం.6 లేదా నెం.7) బ్యాటింగ్‌కు వస్తూ, పరిమిత బంతులను ఎదుర్కొనే 'ఫినిషర్' పాత్రలో ఆ పరుగులు సాధించాడు. దానికి భిన్నంగా సంజూ శాంసన్ ఈ సీజన్‌లో సిఎస్‌కే తరఫున 'ఓపెనర్'గా బరిలోకి దిగుతూ పవర్ ప్లే ఓవర్లను పూర్తిగా ఉపయోగించుకునే అవకాశం లభించింది. ఏదేమైనప్పటికీ, వేర్వేరు స్థానాల్లో ఆడినప్పటికీ ధోనీ లాంటి లెజెండ్ రికార్డును ఒకే సీజన్‌లో అధిగమించడం సంజూ శాంసన్ కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని చెప్పవచ్చు.

## శాంసన్ - క్లాసెన్ మధ్య గొడవ జరిగిందా

ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా నిన్న జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ (SRH) స్టార్ బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్, చెన్నై సూపర్ కింగ్స్ (CSK) వికెట్ కీపర్ సంజూ శాంసన్ మధ్య మైదానంలో చోటుచేసుకున్న ఒక ఆసక్తికర సంఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. మ్యాచ్ అత్యంత ఉత్కంఠభరితంగా సాగుతున్న సమయంలో, 15వ ఓవర్‌లో స్పిన్నర్ నూర్ అహ్మద్ వేసిన బంతిని భారీ షాట్ ఆడబోయిన క్లాసెన్ లైన్ మిస్ అయ్యాడు. క్షణాల వ్యవధిలో మెరుపు వేగంతో స్పందించిన సంజూ శాంసన్, క్లాసెన్‌ను అద్భుతమైన రీతిలో స్టంపింగ్ చేసి పెవిలియన్ పంపాడు. అయితే, క్లాసెన్ అవుటైన వెంటనే శాంసన్ అతడి వైపు తీవ్రంగా (సీరియస్ లుక్) చూడటంతో ఒక్కసారిగా మైదానంలో వాతావరణం వేడెక్కింది.

**మైదానంలో అగ్రెసివ్ టెన్షన్.. అంపైర్ ఎంట్రీ!**

సాధారణంగా కూల్‌గా ఉండే సంజూ శాంసన్ నుండి ఊహించని విధంగా సీరియస్ ఎక్స్‌ప్రెషన్ రావడంతో, క్లాసెన్ తీవ్ర అసహనానికి గురయ్యాడు. పెవిలియన్ వైపు వెళ్తూ ఆగిపోయిన క్లాసెన్, వెనక్కి తిరిగి శాంసన్ వద్దకు వచ్చి కాస్త అగ్రెసివ్‌గా మాట్లాడటం స్పష్టంగా కనిపించింది. ఇద్దరు అగ్రశ్రేణి ఆటగాళ్ల మధ్య మాటల యుద్ధం పెరిగేలా ఉండటంతో, అప్రమత్తమైన అంపైర్లు వెంటనే రంగంలోకి దిగారు. ఇద్దరి మధ్యకు వచ్చి వారిని శాంతింపజేసి, క్లాసెన్‌ను మైదానం దాటాల్సిందిగా కోరారు. మ్యాచ్ గెలుపోటములను శాసించే కీలక వికెట్ కావడంతో ఇరు ఆటగాళ్ల మధ్య ఆ సమయంలో భావోద్వేగాలు (Emotions) పతాక స్థాయికి చేరాయని, ఇది



Published, Printed, Edited and Owned by **DEVARAKONDA KALIDAS** Printed at DK Publications, 2-3-691/1/A, CPL Main Road, Amberpet, Hyderabad and Published at D.No.1-9-628/4, J.P.Residency, Vidyangar, Hyderabad - 44, **Editor: D.Kalidas, RNI.NO.68319/98, Post Regd.No. HSE/953/2014-16** Phone: 99126 14007, 040-27421007